





ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు నిర్మిస్తాం

- కాళేశ్వరంతో జేబులు నింపుకున్న బీఆర్‌ఎస్
- నీళ్లు నింపితే బ్యారేజీలు కూలుతాయి
- రాష్ట్ర భారీ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి
- రామగుండం ఎత్తిపోతల పథకం ప్రారంభించిన మంత్రులు

గోదావరిఖని, ఆగస్టు 3(ఆంధ్రజ్యోతి): కేవలం 38వేల కోట్ల రూపాయలతోనే తుమ్మిడిహెట్టి దగ్గర ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును నిర్మాణం చేస్తామని, ఆ నీటితో శ్రీపాద ప్రాజెక్టును నింపుతామని రాష్ట్ర భారీ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి పేర్కొన్నారు. రామగుండం నియోజకవర్గంలోని రామగుండం ఎత్తిపోతల పథకాన్ని ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన బహిరంగసభలో ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడారు. కాళేశ్వర నిర్మాణంలో లక్ష కోట్ల రూపాయల అవినీతితో జేబులు నింపుకున్న బీఆర్‌ఎస్ నాయకులు నిస్సిగ్గుగా ఇంకా మాట్లాడుతున్నారని ఆయన విమర్శించారు. బీఆర్‌ఎస్ హయాంలోనే కాళేశ్వరం నిర్మాణం జరిగిందని, వాళ్ల ప్రభుత్వకాలంలోనే కూలిపోయిందని చెప్పారు. కాళేశ్వరంపై వేసిన కమిషన్ నివేదిక ప్రభుత్వం చేతిలో ఉందని, త్వరలోనే జరిగే మంత్రివర్గంలో నివేదికపై నిర్ణయం తీసుకుంటామన్నారు. చాలాసార్లు వాయిదా పడిన ఇచ్చంపల్లి దగ్గర ప్రాజెక్టును కూడా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మాణం చేసి తీరుతుందని మంత్రి చెప్పారు. తుమ్మిడిహెట్టి బ్యారేజీ ద్వారా 168టీఎంసీల నీటిని శ్రీపాదకు తీసుకువస్తామని ఉత్తమకుమార్‌రెడ్డి పేర్కొన్నారు. కేసీఆర్ గోదావరి జలాలను రాయల సీమకు తరలిస్తామనడంతోనే బనకచర్ల తెరమీదికి

(మిగతా 8వపేజీలో)

రామగుండంను పారిశ్రామిక కారిడార్‌గా మారుస్తాం

- మంత్రి శ్రీధర్‌బాబు



మాట్లాడుతున్న మంత్రి శ్రీధర్‌బాబు

గోదావరిఖని : రామగుండంను పారిశ్రామిక కారిడార్‌గా మారుస్తామని రాష్ట్ర ఐటీశాఖ మంత్రి శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. లక్షకోట్లతో కాళేశ్వరం ప్రాజెక్టును కట్టినప్పటికీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఒక్క ఎకరానికి నీరు ఇవ్వని దౌర్భాగ్యపు ప్రభుత్వం బీఆర్‌ఎస్‌దని అన్నారు. ఆదివారం అంతర్గాంలో జరిగిన రామగుండం ఎత్తిపోతల పథక ప్రారంభో త్సవ కార్యక్రమంలో మంత్రి శ్రీధర్‌బాబు ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ పత్తిపాక రిజర్వాయర్‌ను కూడా నిర్మిస్తామని, దీంతో ఉమ్మడి జిల్లాలోని ఐదు నియోజకవర్గాల రైతులకు సాగునీటి సమస్య శాశ్వతంగా తీరుతుం దన్నారు. పత్తిపాక ద్వారా 2.4లక్షల ఎకరాల స్థిరీకరణ జరుగుతుందని శ్రీధర్‌బాబు అన్నారు. రైతుల ఆదాయం పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటున్నదని అన్నారు. రామ గుండంకు ప్రభుత్వ పరిశ్రమలతో పాటు ప్రైవేట్ పరిశ్రమలను కూడా తీసుకువస్తామని చెప్పారు. సింగరేణి కార్మికుల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని, కార్మికుల సొంత ఇంటి కల, మారుపేర్ల అంశం ప్రభుత్వ పరిశీలనలో ఉన్నదని, త్వరలో నిర్ణయం తీసుకుంటామని శ్రీధర్‌బాబు చెప్పారు. సింగరేణి భూములను పేదల అవసరాల కోసం వాడేందుకు రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ కృషి చేస్తున్నారని మంత్రి పేర్కొన్నారు. రామగుండంలో 800మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ నిర్మాణం కోసం కూడా ప్రయత్నాలు జరుగుతున్నా యన్నారు. మా ప్రభుత్వానికి ఇంకా మూడున్నర సంవత్సరాల పరిపాలన కాలం ఉందని, ఇచ్చిన హామీలన్నీ నిలబెట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నా మని శ్రీధర్‌బాబు చెప్పుకొచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించి తమకు మరింత బలాన్ని చేకూర్చాలని ఆయన కోరారు.

రామగుండం ఎత్తిపోతల పథకం ప్రారంభం

- హాజరైన ఐదుగురు మంత్రులు
- 13వేల ఎకరాలకు అందనున్న సాగునీరు



రామగుండం ఎత్తిపోతల పథకం ప్రారంభిస్తున్న మంత్రులు

గోదావరిఖని, ఆగస్టు 3(ఆంధ్రజ్యోతి): ఏళ్ల తరబడి ఎదురు చూస్తున్న రామగుండం ఎత్తిపోతల పథకాన్ని రాష్ట్ర నీటి పారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదివారం ప్రారంభించారు. అంతర్గాం మండలం కేంద్రంలో జరిగిన బహిరంగ సభ ప్రాగణం నుంచే ఈ ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించారు. రూ.75కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ ప్రాజెక్టు ద్వారా 13,300ఎకరాలకు సాగునీరు అందనున్నది. అంతర్గాం మండలంలోని అంతర్గాం, ముర్మూర్, ఎల్లంపల్లి, గోలివాడ, ఆకెనపల్లి, ఇస్సంపల్లి, సోమనపల్లి, బ్రాహ్మణపల్లి, పొట్యాల, ఎగ్లాస్‌పూర్, కుక్కలగూడూరు గ్రామాలకు ఈ ప్రాజెక్టు ద్వారా సాగునీరు అందనున్నది. ఈ ఎత్తిపోతలకు అనుబంధంగా 17ఎల్ కాలువ ద్వారా కుక్కలగూడూరు, ఫుట్నూర్ గ్రామాల్లోని 1250ఎకరాలకు కూడా సాగునీటి సౌకర్యం ఏర్పడుతుంది. ఈ ప్రాజెక్టుతో పాటు పెద్దపల్లి జిల్లాలో పత్తిపాక ప్రాజెక్టు నిర్మాణానికి కూడా భారీ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి హామీ ఇచ్చారు. ప్రాజెక్టు డీపీఆర్ తయారీకి జీఓ కూడా జారీ చేశామని మంత్రి ఈ సందర్భంగా అన్నారు. డీపీఆర్ సిద్ధం చేసేందుకు రూ.1.1కోట్లు కూడా మంజూరు చేసినట్టు చెప్పారు. పాలకుర్తి మండలం బండలవాగు ప్రాజెక్టును కూడా త్వరలో పూర్తి చేస్తామని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. పత్తిపాక ప్రాజెక్టులో 3 నుంచి 5టీఎంసీల నీటిని నిల్వ చేసుకోవచ్చునని, ధర్మపురి, చొప్పదండి, పెద్దపల్లి, మంథని, రామగుండం నియోజక వర్గాల పరిధిలో 2.5లక్షల ఎకరాలకు సాగునీటి స్థిరీకరణ ఈ ప్రాజెక్టు ద్వారా జరుగుతుంద న్నారు. రామగుండం శాసనసభ్యులు రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ అధ్యక్షతన జరిగిన ఈ ప్రారంభోత్స సభలో రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, తుమ్మల నాగేశ్వర్‌రావు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తి లిఫ్ట్ మంజూరు చేయండి

- ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్



సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్

అంతర్గాం, ఆగస్టు 3(ఆంధ్రజ్యోతి): రామగుండం సస్యశ్యామలం చేసేందుకు పాలకుర్తి లిఫ్ట్ మంజూరు చేయాలని రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ రాష్ట్ర ఇరిగేషన్‌శాఖ మంత్రి ఉత్తమ్‌కుమారెడ్డిని కోరారు. ఆదివారం అంతర్గాంలో రామగుండం ఎత్తిపోతల పథకం ప్రారంభోత్సవ సభలో ఆయన రామగుండం నియోజకవర్గ సమస్యలపై మంత్రుల దృష్టికి తీసుకువచ్చారు. కాంగ్రెస్ పార్టీ పాదయాత్రలతో ఒత్తిడి తెస్తే బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఎత్తిపోతల పథకం మంజూరు చేసి చేతులు దులుపుకుందని, పనులు పూర్తి చేయలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత మంత్రి శ్రీధర్‌బాబు సహకారంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఇరిగేషన్‌శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వద్దకు వెళ్లి నిధులు మంజూరు చేయించామన్నారు. పాలకుర్తి ఎత్తిపోతల మంజూరు చేస్తే రామగుండం నియోజకవర్గంలోని 15వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని ఆయన పేర్కొన్నారు. అలాగే అంతర్గాంలో పది ఎకరాల స్థలం అందుబాటులో ఉందని, సివిల్ సప్లై కోసం 40వేల టన్ను ల సామర్థ్యం గల గోడౌన్‌లు నిర్మించాలని ఆయన మంత్రి తుమ్మలను కోరారు. అలాగే బసంత్‌నగర్ ఎయిర్ పోర్టు స్థలం 100ఎకరాలు, అంత ర్గాంలో 300ఎకరాల స్థలం ఉందని, దీనిలో ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పా టు చేయాలని కోరారు. గతంలో సింగరేణికి చెందిన రూ.2వేల కోట్ల డీఎంఎఫ్‌టీ నిధులను కేసీఆర్ ఈ ప్రాంతానికి రూపాయి ఇవ్వకుండా సిద్దిపేట, గజ్వేల్‌కు తరలించుకుపోయారని, ఆ నిధులు ఇక్కడ కేటాయిస్తే ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు.

పెద్దపల్లిలో బ్యాడ్మింటన్ ఇండోర్ స్టేడియం

- ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే విజయరమణరావు

పెద్దపల్లి కల్చరల్, ఆగస్టు3(ఆంధ్రజ్యోతి): పెద్దపల్లి నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా స్థానిక మార్కెట్ యార్డు ఆవరణలో బ్యాడ్మింటన్ ఇండోర్ స్టేడియం నిర్మించేందుకు నిధులు మంజూరు చేయించినట్లు ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు తెలిపారు. ఆదివారం ఎమ్మెల్యేను పలువురు బ్యాడ్మింటన్ క్రీడాకారులు కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బ్యాడ్మింటన్ ఇండోర్ స్టేడియం నిర్మాణానికి రూ.2.30 కోట్లు మంజూరు చేసిందని తెలిపారు. దీనికి సంబంధించిన వివరాలను మీడియా ముందు వివరిస్తూ ఇంటిగ్రేటెడ్ మార్కెట్ కోసం అసంపూర్తి నిర్మాణాన్ని ఇండోర్ స్టేడియంగా మార్చేందుకు కలెక్టర్‌తో కలిసి ప్రణాళికను రూపొందించామని తెలిపారు. అలాగే ప్రస్తుతం ఉన్న కూరగాయల మార్కెట్‌ను మరింత అభివృద్ధి చేసేందుకు రూ.5 కోట్లతో ఆధునికంగా నిర్మాణం చేయనున్నట్లు తెలిపారు. స్టేడియం పనులకు టెండర్లు త్వరలోనే పిలుస్తారని అన్నారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఇండోర్ స్టేడియం నిర్మిస్తున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా క్రీడాకారులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

విద్య, ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి

- 5న యూఎస్‌పీసీ ఆధ్వర్యంలో ధర్నా

పెద్దపల్లి కల్చరల్, ఆగస్టు3(ఆంధ్రజ్యోతి): పాఠశాలలు, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 5న జిల్లా కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాను విజయవంతం చేయాలని యుఎస్‌పిసి జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. అన్ని రకాల క్యాడర్ల బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్‌ను తక్షణమే విడుదల చేయాలని, జీవో నెంబర్ 25ను సవరించి ప్రతి ప్రాథమిక పాఠశాలలో కనీసం ఇద్దరు ఉపాధ్యాయులు, 40 మంది దాటిన విద్యార్థులు ఉన్న పాఠశాలలో ఐదుగురు ఉపాధ్యాయులు ఉండాలన్నారు. పెండింగ్ బిల్లులు, ఏకీకృత సర్వీసుల నిబంధన రూపొందించాలని, 5571 పీఎస్, హెచ్‌ఎం పోస్టులు మంజూరు చేయాలని, బీఎడ్, డీఎడ్ అర్హత ఉన్న ఎస్‌జిటిలకు సీనియారిటీ ప్రకారం పదోన్నతులు ఉండాలన్నారు. యూఎస్‌పీసీ స్టీరింగ్ కమిటీ సభ్యులు కుమారస్వామి, లక్ష్మణ్, రాంకిషన్‌రావు, సంతోష్‌రెడ్డి, పోచయ్య, పర్శరాములు, రాజనర్సు కోరారు.

బీజీడీకేఎస్ కార్యవర్గం ఎన్నిక



భారతీయ గ్రామీణ డాక్ కర్మచారి సంఘ్ కార్యవర్గం

సుల్తానాబాద్, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): సుల్తానాబాద్ మున్సిపల్ పట్టణంలోని ఆదివారం పెద్దపల్లి జిల్లా భారతీయ మజ్దూర్ సంఘ్ భారతీయ పోస్టల్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ అనుబంధ భారతీయ గ్రామీణ డాక్ కర్మచారి సంఘ్ యూనియన్ పెద్దపల్లి డివిజన్ మొదటి సమావేశం సుల్తానాబాద్‌లోని శ్రీవాణి జూనియర్ కళాశాలలో సర్కిల్ కార్యదర్శి వినయ్ సుధీర్ అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బీఎంఎస్ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. సమావేశంలో డివిజన్ కమిటీని ఎన్నుకున్నారు. భారతీయ గ్రామీణ డాక్ కర్మచారి సంఘ్, సబ్‌విజన్ అధ్యక్షుడిగా యన్, మల్లేశం, కార్యదర్శిగా ఎం, సమ్మయ్య, కోశాధికారిగా కె, శ్రావణ్ కుమార్, డిప్యూటీ కార్యదర్శిగా బి, హరిహరన్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఏఐసీసీ ఇన్‌చార్జీని కలిసిన కాంగ్రెస్ నాయకులు



మీనాక్షి నటరాజన్‌ను కలిసిన ఖని కాంగ్రెస్ నాయకులు

గోదావరిఖని, ఆగస్టు 3(ఆంధ్రజ్యోతి): నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలం బాదనకుర్తిలో పాదయాత్ర నిర్వహిస్తున్న ఏఐసీసీ తెలంగాణ ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్‌ను ఆదివారం గోదావరిఖని కాంగ్రెస్ నాయకులు కలిశారు. దీటి బాలరాజు, ఉరిమెట్ల రాజలింగం, మొహిద్‌సన్ని కలిసి వారికి హాలంను బహూకరించారు. యాత్రకు కన్వీనర్‌గా వ్యవహరిస్తున్న రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌ను కూడా నాయకులు కలిశారు.

అధ్వానంగా 1 ఇంక్లైన్ అండర్ బ్రిడ్జి



అండర్ బ్రిడ్జి వద్ద చెత్తను చూపిస్తున్న సీపీఐ నాయకుడు

కళ్యాణ్‌నగర్, ఆగస్టు 3(ఆన్‌లైన్): గోదావరిఖని జీఎం కాలనీ వద్ద ఉన్న అండర్ బ్రిడ్జి బురద, చెత్తమయంగా మారి రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. దీనిపై సింగరేణి యాజమాన్యం పట్టించుకోవడం లేదని సీపీఐ జిల్లా కౌన్సిల్‌సభ్యులు తొడుపునూరి రమేష్ ఆరోపించారు. జనగామ, ముస్త్యాల, సుందిళ్ల గ్రామాలకు వెళ్లే ప్రజలతో పాటు సింగరేణి కార్మికులు నిత్యం ఈ రహదారిగుండా రాకపోకలు సాగిస్తున్నారని, కానీ ఇక్కడ చెత్త పేరుకుపోయి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. సింగరేణి యాజమాన్యానికి విన్నవించినా పట్టించుకోవడం లేదని, ఇప్పటికైనా సింగరేణి, మున్సిపల్ కార్పొరేషన్ పట్టించుకోవాలని, అండర్ బ్రిడ్జిని శుభ్రపరచాలని ఆయన డిమాండ్ చేశారు.

ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించే హక్కు కాంగ్రెస్‌కు లేదు

- బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్



కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

గోదావరిఖని, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): తలాపునే గోదావరి పారుతున్నా ఈ ప్రాంతానికి నీళ్లివ్వకుండా నాడు ఎండబెట్టింది కాంగ్రెస్ పార్టీ అని, నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలోనే రామగుండం ఎత్తిపోతల పథకానికి శంకుస్థాపన చేసి 90శాతం పనులు పూర్తి చేసినట్లు రామగుండం మాజీ ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు. గోదావరిఖని ప్రధాన చౌరస్తా మాజీ సీఎం కేసీఆర్ చిత్ర పటానికి మాజీ ఎమ్మెల్యే చందర్, బీఆర్‌ఎస్ శ్రేణులు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కోడ్ కారణంగా ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించలేకపోయామని, రామగుండం ఎత్తిపోతల పథకం ఘనత అంతా మాజీ సీఎం కేసీఆర్‌దేనన్నారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు నిర్మాణంతో ఈ ప్రాంత ప్రజలు సర్వస్వం కోల్పోయారని, ఈ ప్రాజెక్టు ద్వారా ఈ ప్రాంతానికి చుక్కనీరు దక్కని పరిస్థితి నాటి కాంగ్రెస్ పార్టీ హయాంలో నెలకొన్నదన్నారు. ఈ ప్రాంత భూములను సస్యశామలం చేసేందుకు నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ 2018లో రూ.80కోట్లతో రామగుండం ఎత్తిపోతల పథకానికి శ్రీకారం చుట్టారని, వారి హయాంలోనే 90శాతం లిఫ్ట్ పనులు పూర్తయ్యాయన్నారు. ఎత్తిపోతలు, ప్రాజెక్టులు, అభివృద్ధి డీఎన్‌ఏ బీఆర్‌ఎస్‌దే అన్నారు. రామగుండం ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించే అర్హత కాంగ్రెస్‌కు లేదన్నారు. రాష్ట్రం ఏర్పడిన తరువాత ఈ ప్రాంతానికి నీళ్లు అందించాలని కేసీఆర్ రామగుండం ఎత్తిపోతల పథకానికి శ్రీకారం చుట్టి నిధులు మంజూరు చేశారని గుర్తు చేశారు. 90శాతం పనులు పూర్తి చేస్తే కాంగ్రెస్ నాయకులు ఇప్పుడు కొబ్బరికాయ కొట్టడం తప్ప చేసిందేమీ లేదన్నారు. ఈ ప్రాంతానికి కేసీఆర్ కారణంగానే నీళ్లు వస్తున్నందుకు కేసీఆర్‌కు రామగుండం ప్రజల తరపున క్షీరాభిషేకం చేసి ధన్యవాదాలు చెప్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్‌పీటీసీ ఆముల నారాయణ, మాజీ కార్పొరేటర్లు కల్వచర్ల కృష్ణవేణి, గాధం విజయ, బాదె అంజలి, నాయకులు గోపు అయులయ్య యాదవ్, నారాయణదాసు మారుతి, చెలకలపల్లి శ్రీనివాస్, అచ్చే వేణు, చల్లా రవీందర్ రెడ్డి, సింహచలం రత్నకర్, కుడుదుల శ్రీనివాస్, దొమ్మేటి వాసు పాల్గొన్నారు.

పేదలకు కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు



మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

ఎలిగేడు, ఆగస్టు3(ఆంధ్రజ్యోతి): పేదలకు కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, పలు అభివృద్ధి పనులకు ఆకర్షితులైన పలు పార్టీల నాయకులు పార్టీలో చేరేందుకు ముందుకు వస్తున్నారని బీజేపీ మండల ప్రబారి కంకణాల జ్యోతి బసు, మండల అధ్యక్షుడు గాదె రంజిత్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ నెల 5న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు నరపారాజు రాంచంద్రరావు పెద్దపల్లి జిల్లా పర్యటనలో భాగంగా ఎంటీ గార్డెన్‌లో జరిగే సమావేశానికి రానున్నట్లు తెలిపారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవ రెడ్డి ఆదేశాల మేరకు, మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి సూచనలతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు గుజ్జుల మల్లారెడ్డి, గోపు సురేందర్ రెడ్డి, అమరగొండ గంగయ్య, మల్లారపు అంజయ్య, రాయపాక మనోహర్, చౌదరి తిరుపతి, ఎడ్ల సతీష్, లెంక మల్లారెడ్డి, ఆసంపల్లి రవి, బోగె కిరణ్, ఎడ్ల సతీష్ తదితరులు ఉన్నారు.

లొంకకేసారం గ్రామాభివృద్ధికి ఐటీశాఖ మంత్రి హామీ



మంత్రితో మాజీ సర్పంచ్ మంజూర్

రామగిరి, ఆగస్టు 3(ఆంధ్రజ్యోతి): లొంకకే సారం గ్రామాభివృద్ధికి ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు హామీ ఇచ్చారు. ఈమేరకు ఆదివారం హైదరాబాద్‌లోని మంత్రి నివాసంలో మర్యదపూర్వకంగా కలసిన మాజీ సర్పంచ్ ఎండి మంజూర్ గ్రామంలోని పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసికెళ్లి వినతి పత్రం అందజేశారు. దీనిపై మంత్రి స్పష్టమైన హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఎస్‌ఆర్‌ఎస్‌పి డి-83 కెనాల్‌పై నూతన బ్రిడ్జి నిర్మాణం, స్మశాన వాటికకు వెళ్లే రహదారి వెడల్పు చేపట్టాలని కోరగా సానూకూలంగా స్పందించిన మంత్రి నిధులు విడుదల చేస్తామని హామీ ఇచ్చినట్లు మంజూర్ తెలిపారు.

బనకచర్లకు కాంగ్రెస్ పార్టీ వందశాతం వ్యతిరేకం



ధర్మారంలో రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్న మంత్రులు

ధర్మారం, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ నిర్మిస్తున్న బనకచర్ల ప్రాజెక్టుకు కాంగ్రెస్ పార్టీ పూర్తిగా వ్యతిరేకమని సాగునీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ స్పష్టం చేశారు. పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రంలో నూతన రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమంలో మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ జ్యుడీషియల్ కమిషన్ రిపోర్టు వచ్చిందని, కేబినెట్‌లో ప్రవేశపెట్టిన అనంతరం ప్రజలకు ముందుకు తీసుకువస్తామని తెలిపారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు పునాదుల నిర్మాణమే బలహీనంగా ఉందని అందులో నీటి నిల్వ చేయరాదని నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ లిఖిత పూర్వకంగా ఇస్తే, మేడిగడ్డలో నీరు నిల్వ చేసి పంపు చేయవచ్చని బీఆర్‌ఎస్ చెప్పడం ఏమిటిని ప్రశ్నించారు. బీఆర్‌ఎస్ పార్టీ 10 సంవత్సరాల కాలంలో ఒక్క రేషన్‌కార్డు ఇవ్వలేదని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే నాటికి 2.81 కోట్ల మందికి సంవత్సరానికి 10,665 కోట్లు ఖర్చు పెట్టి దొడ్డు బియ్యం ఇచ్చేవారని, అవి తినలేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. ప్రస్తుతం కాంగ్రెస్ అధికారంలో 3.17 కోట్ల మందికి సన్న బియ్యం ఇస్తున్నామని చెప్పారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో 89 లక్షల రేషన్‌కార్డు ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రాష్ట్ర వ్యాప్తంగా కొత్త రేషన్ కార్డుల సంఖ్య 98 లక్షల 89 వేలని స్పష్టం చేశారు. జనాభాలో 85 శాతం మందికి నాణ్యమైన సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని పేర్కొన్నారు. ధర్మపురి నియోజకవర్గంలో మొత్తంగా 9,600 కొత్త రేషన్ కార్డులు ఇచ్చామని తెలిపారు. మంత్రి పొన్నం మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత ప్రయాణంతో పాటు ఉచిత కరెంటు అందిస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీదేనని అన్నారు. మంత్రి తుమ్మల మాట్లాడుతూ రైతులంతా వరిలో కొంతభాగం వదిలేసి నీటి కొరత ఉన్న భూముల్లో ఆయిల్‌పామ్ సాగుకు ముందుకు రావాలని సూచించారు. ప్రతి జిల్లాకు ఆయిల్ పామ్ ప్యాక్టరీలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

ధర్మపురి నియోజకవర్గంలో నిధుల వరద

మంత్రి అడ్లూరి లక్ష్మన్‌కుమార్ ధర్మపురి నియోజకవర్గంలో చేపట్టాల్సిన పనులను వివరిస్తూ వాటికి కావాల్సిన నిధులు విడుదల చేయాలని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కోరగా సానుకూలంగా స్పందించారు. పత్తిపాక గ్రామంలో నిర్మిస్తున్న లక్ష్మినర్సింహాస్వామి రిజర్వాయర్‌కు డీపీఆర్‌కు 1.10 కోట్లు మొదటి విడతగా విడుదల చేశారు. బొమ్మరెడ్డిపల్లి - కొత్తపల్లి గ్రామ రైతుల పొలాల కోసం నిర్మిస్తున్న పనులకు 5 కోట్ల నిధులను మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. మేడారం రిజర్వాయర్ నుంచి ఎండపల్లి, వెల్గటూర్ మండలాల కోసం డీ 83 కెనాల్‌కు అనుసంధానం చేసి నిర్మిస్తున్న కెనాల్‌కు 3.26 కోట్లు, అదేవిధంగా చెరువుల పూడికకు నిధులు, నియోజకవర్గంలో గల 6 లిఫ్టుల మరమ్మతులకు 82 లక్షలు, అక్కపల్లి లిఫ్టు పనులు 60 శాతం పూర్తయి ఆగిపోయినందున లిఫ్టు పూర్తి కావడం కోసం నిధులు మంజూరు చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు.

ఆంధ్రజ్యోతి CLASSIFIEDS

CHANGE OF NAME
★ I, MOHAMED BASHIR HUSEN, S/O. SHAIK HUSSAIN, R/O. H.NO. 2-7-868, MUKARAMPURA, KARIMNAGAR. HAVE CHANGED MY NAME AS "MOHAMMAD BASHEER HUSSAIN", S/O. SHAIK HUSSAIN.
AJK-17087

3+2 స్కీం కలదు

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధంలేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా / ఇతరత్రా నమ్మించబడిన / క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు.
పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

ఆంధ్రజ్యోతిలో క్లాసిఫైడ్ ప్రకటనలకై సంప్రదించండి
కరీంనగర్ :- సెల్: 9703618691, 9985410640
జగిత్యాల, మెట్‌పల్లి :- సెల్ : 9985411262
వేములవాడ, సిరిసిల్ల :- సెల్: 9985411063
పెద్దపల్లి :- 9550900238

- వరద కాలువపై రైతుల ఆశలు
- కథలాపూర్ మండలంలో రెండు వేల ఎకరాల్లో సాగు

సాగు నీరు అందేనా..?

కథలాపూర్, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): వరద కాలువపై ఆధారపడి పంటలు వేసిన రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. వానలు లేకపోవడంతో వేసిన పంటలు ఎండిపోతున్నాయి. కథలాపూర్ మండలంలో పెగ్గెర్ల, ఊట్‌పల్లి, భూషణరావుపేట, కథలాపూర్, చింతకుంట, దుంపెట, తక్కళ్ళపల్లి, దూలూరు, బొమ్మెన గ్రామాలకు వరద కాలువ వర ప్రదాయినిగా ఉంది. ఈ కాలువపై ఆధారపడి సుమారు రెండు వేల ఎకరాల్లో పంటలు సాగు చేసుకున్నారు. వర్షాలు కురుస్తాయని ఆశించిన రైతులకు నిరాశే ఎదురవుతుండడంతో దిక్కు తోచని స్థితి దాపురించింది. కాగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ రైతులు అధైర్య పడవద్దని అనుకున్న మేర నీరు రాగానే అధికారులతో మాట్లాడి రైతులకు న్యాయం చేస్తానని భరోసా ఇచ్చారు.


ఎండిపోయిన వరద కాలువ

• రైతుల రాస్తారోకో

వరద కాలువలో పూర్తిగా నీరు ఎండిపోవడంతో పంటల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని రైతులు నీటి విడుదల కోసం ఇటీవల కథలాపూర్ మండల కేంద్రంలో పార్టీలకతీతంగా రాస్తారోకో నిర్వహించారు. కోరుట్ల ఆర్డీవోతో హామీతో ఆందోళన విరమించారు. రివర్స్ పంపింగ్ చేయాలని రైతులు డిమాండ్ చేస్తుండగా నీటి నీల్వలు లేకపోవడంతో ప్రశ్నార్థకంగా మారింది. ఎల్లంపల్లి ప్రాజెక్ట్ నుంచి పంపింగ్ చేసేంత నీరు అందుబాటులో లేదని అధికార యంత్రాంగం స్పష్టం చేసిన క్రమంలో రైతులు దిక్కులు చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. మరో వైపు పైభాగంలో ఉన్న ఎస్సారెస్పీలో కేవలం 40 టీఎంసీల నీరే ఉండగా వరద కాలువకు విడుదలకు అవకాశం లేదని అధికారులు పేర్కొంటున్నారు. అయితే వరద కాలువ గేట్ల వద్దకు నీరు వచ్చి చేరుతున్నందున కొన్ని రోజులు విడుదల చేస్తే పంటలకు మేలు చేకూరుతుందని రైతులు అంటున్నారు.


కథలాపూర్ మండలంలో వేసిన నాట్లు

నాలుగు ఎకరాలు ఎండిపోయింది

- చిట్యాల శ్రీనివాస్, రైతు కథలాపూర్



వరద కాలువపై ఆధారపడి నాలుగు ఎకరాల భూమి సాగు చేసుకున్నా. ప్రతీ ఏటా వరద కాలువలో నీరు పుష్కలంగా ఉంటుందనే ఆశతో పంటలు సాగు చేశా. మరో రెండు రోజులు ఎండలు కాస్తే పంటలు పూర్తిగా ఎండిపోతాయి. వరద కాలువకు ఏర్పాటు చేసుకున్న మోటర్ ఇప్పటికే రెండుసార్లు కాలిపోయింది. పరిస్థితి ఇలాగే ఉంటే పంటలు ఎండిపోయి భారీ నష్టం జరుగుతుంది.

కొన్ని రోజులు నీరు విడుదల చేయాలి

- మామిడి అంజయ్య, కౌలు రైతు



ప్రస్తుతం ఎస్సారెస్పీలోకి మహారాష్ట్ర నుంచి భారీ వరద వస్తున్న నేపథ్యంలో వరద కాలువకు కొన్ని రోజులు నీరు విడుదల చేస్తే పంటలు కొంత మేర కాపాడుకునే పరిస్థితి ఉంటుంది. ఐదు ఎకరాలు కౌలుకు చేసుకుంటున్నా. నీరు విడుదల చేయకపోతే నష్టం తప్పేలా లేదు. మోటర్లకు నీరు అందడం లేదు. వరద నీటి కోసం ఆశగా చూస్తున్నాం.

భార్య మందలించిందని యువకుడి ఆత్మహత్య


నరేష్(ఫైల్)

ఎలిగేడు, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని సుల్తాన్‌పూర్ గ్రామానికి చెందిన తీగల నరేష్(32) అనే యువకుడు పురుగుల మందుతాగి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ తనుగుల సత్యనారాయణ తెలిపారు. నరేష్ గత కొన్నేళ్లుగా మద్యానికి బానిసగా మారాడు. ఈ నెల 2న సాయంత్రం మద్యం తాగి వచ్చాడు. భార్య మందలించడంతో మనస్తాపానికి గురైన నరేష్ అర్ధరాత్రి గడ్డి మందు తాగి మామకు తెలిపాడు. వెంటనే అతన్ని చికిత్స నిమిత్తం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. మెరుగైన చికిత్స కోసం కరీంనగర్‌లోని ప్రతిమ ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. ఆదివారం భార్య మమత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. మృతుడికి భార్య మమతతో పాటు ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. మృతుడు నరేష్ కళ్లను సదాశయ ఫౌండేషన్‌కు కుటుంబ సభ్యులు దానం చేశారు. ఇద్దరు అంధులకు చూపు అందించడంపై ఆ కుటుంబాన్ని పలువురు అభినందించారు.

బావిలో దూకి వృద్ధురాలు..

చొప్పదండి (ఆంధ్రజ్యోతి): మండలంలోని చిట్యాలపల్లికి చెందిన రాపెల్లి అనసూయ(65) శనివారం రాత్రి వ్యవసాయ బావిలోకి దూకి ఆత్మహత్య చేసుకుంది. అనసూయ నాలుగు సంవత్సరాల నుంచి అనారోగ్య సమస్యలతో బాధపడుతూ మనస్తాపంతో జీవితంపై విరక్తి చెంది శనివారం రాత్రి వ్యవసాయ బావిలో దూకి ఆత్మహత్య చేసుకుంది. ఆదివారం ఉదయం అనసూయ మృతదేహాన్ని గమనించి పోలీసులకు సమాచారం అందించారు. అనసూయ కుమారుడు రాపెల్లి అనిల్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ద్విచక్ర వాహనాలు ఢీకొని ఇద్దరికి గాయాలు

- ఒకరి పరిస్థితి విషమం

ఓదెల, జూలై 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఇందుర్తి మూల మలుపు వద్ద రెండు వాహనాలు ఢీకొన్న సంఘటనలో ఇద్దరికి గాయాలు కాగా ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. గ్రామస్థుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గూడెంకు చెందిన మామిడి సంపత్ ఆదివారం తన చిన్ననాన్న ప్రథమ వర్ధంతికి హాజరై గూడెం నుంచి తిరిగి వెళ్తున్నాడు. ఈ క్రమంలో ఇందుర్తి నీటి ట్యాంకు మూల మలుపు వద్ద వీణవంకకు చెందిన మరో వ్యక్తి ద్విచక్రవాహనంపై వెళుతుండగా రెండు వాహనాలు ఢీకొన్నాయి. ఈ రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు కాగా గూడెంకు చెందిన మామిడి సంపత్‌కు తలకు తీవ్రగాయాలై విషమంగా ఉంది. కుటుంబ సభ్యులకు సమాచారం అందించడంతో వీరిద్దరినీ జమ్మికుంట ఆసుపత్రికి తరలించారు.

హోటల్స్, చికెన్ సెంటర్లపై అధికారుల దాడులు


చికెన్ సెంటర్ యజమానికి జరిమానా విధిస్తున్న మున్సిపల్ అధికారులు

కోరుట్ల, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని పలు రెస్టారెంట్లు, చికెన్, టిఫిన్ సెంటర్లపై ఆదివారం మున్సిపల్ అధికారులు దాడులు నిర్వహించి సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను స్వాధీనం చేసుకున్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడుతున్న పలు రెస్టారెంట్‌లు, చికెన్, టిఫిన్ సెంటర్ల యజమానులకు రూ. 13,500 జరిమానా విధించారు. భారీగా సింగిల్ యూస్ ప్లాస్టిక్‌ను స్వాధీనం చేసుకొని నోటీసులను అందించారు. వినియోగదారులకు బట్ట సంచులు తెచ్చుకునే విధంగా యజమానులు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సందర్భంగా కమిషనర్ రవీందర్ మాట్లాడారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను ప్రభుత్వాలు నిషేధించాయని వాటిన వాడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. వ్యాపార కార్యకలాపాలలో వెలువడిన చెత్తను తడి, పొడి, హానికర చెత్తను వేరుచేసి మున్సిపల్ వాహనాలకు అందించాలని సూచించారు. లేకుంటే జరమానాలు విధిస్తామని తెలిపారు. ప్రతీ దుకాణదారుడు ట్రేడ్ లైసెన్స్ కలిగి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ బాలే ఆశోక్, రికార్డు అసిస్టెంట్ జగదీశ్వర్, వార్డు అధికారులు మధు, రాహుల్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మహేష్, బిల్ కలెక్టర్లు, మున్సిపల్ సిబ్బంది రమేష్, హేమంత్, జవానులు రమేష్, రాజేష్ పాల్గొన్నారు.

వెంకటాపూర్‌లో యువకుడి వీరంగం

ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): తాను పెంచుకుంటున్న కుక్కలను ఎందుకు చంపుతున్నావని ప్రశ్నించిన పాపానికి యువకుడు కిరణ్ ఇంటిలోకి చొరబడి తండ్రికూతుళ్లపై దాడిచేసి వీరంగం సృష్టించిన సంఘటన ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్‌లో శనివారం రాత్రి చోటు చేసుకుంది. బాధితులు, పోలీసుల కథనం మేరకు.. గ్రామంలోని వేణు తన ఇంటిలో కుక్కలను పెంచుకుంటున్నాడు. ఈక్రమంలో అదే గ్రామానికి చెందిన కిరణ్ శునకాలను చంపేస్తున్నాడు. దాంతో తన కుక్కలను ఎందుకు చంపేస్తున్నామని వేణు నిలదీశాడు. మద్యం మత్తులో ఉన్న కిరణ్ అసభ్య పదజాలంతో దూషిస్తూ వేణు, అతడి కూతురు తనయపై దాడికి చేశాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకున్నారు. బాధితుడు వేణు ఫిర్యాదు మేరకు విచారణ జరుపుతున్నామని పోలీసులు వివరించారు.

మహిళను కాపాడిన హోంగార్డు

కరీంనగర్ క్రైం, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): ఆత్మహత్యకు యత్నించిన మహిళను హోంగార్డు రక్షించారు. గన్నేరువరం మండలం చీమలకుంట పల్లికి చెందిన మమ్మత్ ఫౌజియా(25) కుటుంబ సమస్యల కారణంగా కరీంనగర్ లోయర్ మానేరు డ్యాంలో ఆత్మహత్య చేసుకోవడానికి ప్రయత్నించింది. లేక్ ఔట్ పోస్టులో విధులు నిర్వహిస్తున్న హోంగార్డు ఎంఏ హఫీజ్ బేగ్ వెంటనే అప్రమత్తమై ఆమె సముదాయించారు. సురక్షితంగా లేక పోలీస్ ఔట్ పోస్టుకు తరలించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. కుటుంబ సభ్యులు చేరుకున్న తర్వాత వారికి కౌన్సెలింగ్ ఇచ్చి, భవిష్యత్‌లో ఇలాంటి నిర్ణయాలు తీసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మహిళను కాపాడిన హోంగార్డు ధైర్యసాహసాలను ఉన్నతాధికారులు అభినందించారు.

బీసీ ఉద్యమాన్ని దేశ వ్యాప్తంగా విస్తరిస్తాం

- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు - ఓబీసీ 10వ మహాసభ వాల్‌పోస్టర్, కరపత్రాల ఆవిష్కరణ


వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న బీసీ సంఘం నాయకులు

సిరిసిల్ల టౌన్, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి) : బీసీ ఉద్యమాన్ని భారత దేశ వ్యాప్తంగా విస్తరిస్తాం అని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శహన్మాండ్లు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ నెల 7న గోవాలో జరిగే ఓబీసీ 10వ మహాసభ వాల్‌పోస్టర్, కరపత్రాలను నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పర్శ హన్మాండ్లు మాట్లాడుతూ జనాభలో మేమెంతో అన్ని రంగాలలో మాకు అంతా వాటాను ఇవ్వాల్సిందేనని అన్నారు. 1990 ఆగస్టు 7న నాటి ప్రధాన మంత్రి వీపీ సింగ్ మొదటి సారిగా మండల కమీషన్ సిఫార్సులు అమలు చేస్తున్నట్లు ప్రకటించారని అప్పటి నుండి బీసీలంతా ఆగస్టు 7న మండల్ డేగా బావిస్తున్నారని అందుకే ఆగస్టు 7న ఓబీసీ మహాసభను గోవాలో నిర్వహిస్తున్నామన్నారు. బీసీల ఉద్యమాల వల్లే తెలంగాణలో కులగణన జరిగిందని దీంతో జాతీయస్థాయిలో కూడా జనగణనతో పాటు కులగణన చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. విద్యా, ఉద్యోగ, స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు సంబందించిన బిల్లులు డిల్లీలోని రాష్ట్ర పతి భవనంలో మూలుగుతున్నాయని వాటిని సాధించుకునే వారకు జాతీయ స్థాయి ఉద్యమాలను ఉద్భతం చేస్తామన్నారు. కేంద్రంలో బీసీలకు ప్రత్యేక శాఖ కేంద్ర బడ్జెట్‌లో బీసీల ధామాషా ప్రకారం నిధులు కేటాయించాలని బీసీ రిజర్వేషన్లు పెంచాలని చట్టసభలలో బీసీలకు 50 శాతం రాజకీయ రిజర్వేషన్ల కల్పించాలని డిమాండ్ చేశారు. మహిళా బిల్లులో బీసీ మహిళలకు సబ్ కోటా ఇవ్వాలని బీసీ ఉద్యోగులకు ప్రమోషన్ల రిజర్వేషన్లు కల్పించాలని బీసీ క్రిమిలేయర్ ఎత్తివేయాలని అన్నారు. దేశ వ్యాప్త బీసీ ఉద్యమంలో బీసీలంతా భాగస్వామ్యులు కావాలన్నారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు వీరవేని మల్లేష్‌యాదవ్, సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు తడక కమలాకర్, జిల్లా అధికార ప్రతినిధి బండారి బాల్‌రెడ్డి, బీసీ సేవా జిల్లా అధ్యక్షుడు బట్టు ప్రవీన్, నాయకులు బోయిన శ్రీనివాస్, బచ్చు ప్రసాద్, దుబాల కొండయ్య, తడుక విఠల్, కోడం రవీందర్, అర్పనపెల్లి శ్రీనివాస్, బూర అంజనేయులు, ఇల్లంతకుంట తిరుపతి, కంచర్ల రాజు, కందుకూరి రామాగౌడ్, సామల శ్రీనివాస్, రాపెల్లి సురేష్ పాల్గొన్నారు.

కొడుకు చేతిలో కత్తిపోట్లకు గురైన తండ్రి మృతి

- ఇద్దరు నిందితులపై కేసు నమోదు



రాయికల్, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): రాయికల్ పట్టణంలోని మత్తడివాడలో కొడుకు చేతిలో కత్తిపోట్లకు గురైన చిట్యాల లక్ష్మీనర్సయ్య(58) అనే వ్యక్తి ఆదివారం మృతిచెందాడు. లక్ష్మీనర్సయ్యను అతడి కుమారుడు రాజేందర్ గత నెల 29న రాత్రి కత్తితో దాడి చేశాడు. తీవ్రంగా గాయపడిన లక్ష్మీనర్సయ్య వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడని రాయికల్ ఎస్సై సుధీర్‌రావు తెలిపారు. లక్ష్మీనర్సయ్య తనకున్న 10 గుంటల భూమి ని విక్రయించేందుకు ప్రయత్నించాడు. తమ కు తెలియకుండా భూమిని ఎలా అమ్ముతావంటూ కుమారుడు రాజేందర్ తన స్నేహితుడైన అస్లాం సహకారంతో తండ్రిపై కత్తితో దాడి చేయగా ఎనిమిది చోట్ల గాయాలయ్యాయి. దీంతో క్షతగాత్రుడిని జగిత్యాలకు అనంతరం వరంగల్ ఎంజీఎం ఆస్పత్రి కి తరలించి చికిత్స అందజేస్తుండగా చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. జగిత్యాల రూరల్ సీఐ సుధాకర్ ఆధ్వర్యంలో హత్యాయత్నం కేసులో ఇద్దరు నిందితులు రాజేందర్, అస్లామ్‌లను రిమాండ్ చేయగా తాజాగా హత్య కేసు నమోదు చేయను న్నట్లు ఎస్సై సుధీర్ రావు తెలిపారు.

పాత కక్షలతో వృద్ధుడి హత్య

మల్లాపూర్, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వెంపల్లి గ్రామంలో పాత కక్షలతో సకినపల్లి కాసీం(62) అనే వ్యక్తిని శనివారం హత్య చేశారు. ఆదివారం మల్లాపూర్ ఎస్సై రాజు, గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం వెంపల్లి గ్రామానికి చెందిన సకినపల్లి కాసీం కొడుకులతో కుల వృత్తి, వ్యవసాయం చేసుకుంటూ నివాసం ఉంటున్నాడు. పది సంవత్సరాల క్రితం కాసీం భార్య మృతి చెందడంతో ఇద్దరు కుమారులతో కలిసి ఉంటున్నాడు. కాసీం ఇంటి పక్కన గల నాలుగు గుంటల భూమి నానం చిన్నహన్మండ్లు, నానం రాకేష్‌లకు విక్రయించాడు. ఇంటి వద్ద గల బాత్‌రూం గురించి గొడవలు జరిగి పెద్ద మనుషుల సమక్షంలో పంచాయితీ నిర్వహించినా సమస్య పరిష్కారం కాలేదు. దీంతో నానం చిన్నహన్మండ్లు, నానం రాకేష్‌లు కాసీంపై కోపం పెంచుకున్నారు. శనివారం రాత్రి గ్రామంలోని పెద్ద కుమారుడి ఇంటి వద్ద భోజనం చేసి చిన్న కుమారుడి వద్దకు వెళ్తుండగా కాసీంను ఆపి నానం చిన్నహన్మండ్లు, నానం రాకేష్‌లు కట్టెలతో దాడిచేశారు. దీంతో తీవ్ర గాయాలతో కాసీం అక్కడికక్కడే మృతి చెందాడు. నిందితులు ద్విచక్ర వాహనంపై అక్కడి నుంచి పారిపోయారు. మెట్‌పల్లి సీఐ అనిల్, ఎస్సైలు రాజు, కిరణ్‌లు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. పాత కక్షలతోనే హత్య చేసారని కుమారులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

రాష్ట్ర స్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ పోటీలో పతకాలు

సిరిసిల్ల టౌన్, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర స్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ పోటీలో రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన క్రీడాకారులు ప్రతిభను కనబరిచి పతకాలను సాధించారు. ఆదివారం హైదరాబాద్ జింఖానా గ్రౌండ్‌లో మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ పోటీలను నిర్వహించారు. రాష్ట్ర స్థాయి పోటీలకు జిల్లా నుండి పాల్గొన్న క్రీడాకారులు బంగారు, రజిత పతకాలను సాధించారు. వివిధ వయస్సు విభాగాలలో ఎం లక్ష్మి 1500 మీటర్ల పరుగు పందెంలో బంగారు పతకం, 3000 మీటర్ల వాక్(నడక)లో రజిత పతకం సాధించింది. లావాణ్య 1500 మీటర్ల పరుగు పందెంలో బంగారు పతకం, 3000 మీటర్ల వాక్‌లో రజిత పతకం సాధించింది. సుల్తానా 1500 మీటర్ల పరుగు పెందెంలో బంగారు పతకం, 3000 మీటర్ల వాక్‌లో రజిత పతకాన్ని సాధించింది. పురుషుల విభాగం వివిధ వయస్సులో జెట్టి మహేందర్ లాంగ్ జెంప్‌లో బంగారు పతకం, 400 మీటర్ల పరుగు పందెంలో రజిత పతకం సాధించాడు. అశోక్ 3000 మీటర్ల వాక్‌లో బంగార పతకం, 1500 మీటర్ల పరుగు పందెంలో రజిత పతకం సాధించాడు. రాష్ట్ర స్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ పోటీలలో పతకాలను సాధించిన క్రీడాకారులను జిల్లా అసోసియేషన్ సభ్యులు, క్రీడాభిమానులు అభినందనలు తెలిపారు.


పతకాలతో జిల్లా క్రీడాకారులు

రసాభాసగా అర్బన్ బ్యాంక్ సమావేశం

- కోర్టు ఉత్తర్వులతో గత పాలకవర్గం 15 మంది సభ్యత్వం రద్దు - చైర్మన్ ప్రకటనపై పలువురు సభ్యుల నిలదీత

కరీంనగర్ టౌన్, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్ సహకర అర్బన్ బ్యాంక్ సర్వసభ్య సమావేశం రసాభాసగా మారింది. చైర్మన్ గడ్డం విలాస్‌రెడ్డి అధ్యక్షతన కరీంనగర్‌లో ఆదివారం సమావేశం నిర్వహించారు. 2007 నుంచి 2017 వరకు ఉన్న పాలకవర్గం అవకతవకలకు పాల్పడినట్లు కోర్టు ఉత్తర్వులు జారీ చేసినందున వారి సభ్యత్వాలను రద్దు చేస్తున్నట్లు చైర్మన్ ప్రకటించారు. దీంతో ఒక్కసారిగా సభలో గందరగోళం నెలకొంది. విచారణ జరపకుండా, సభ్యుల సంజాయిషి తీసుకోకుండా సభ్యత్వాలు ఎలా రద్దు చేస్తారంటూ మాజీ చైర్మన్ కర్ర రాజశేఖర్, సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు. నిబంధనల మేరకు ఎజెండాలో అంశాన్ని ఎందుకు చేర్చలేదంటూ న్యాయవాది గోపాలకృష్ణ, సీనియర్ సభ్యుడు కళ్యాడపు ఆగయ్య ప్రశ్నించారు. దీంతో కొద్దిసేపు ప్రస్తుత పాలకవర్గ సభ్యులకు, గత పాలకవర్గ సభ్యులకు మధ్య కొద్దిపాటి వాగ్వాదం జరిగింది. కోరం లేదనే కారణంతో ఇటీవల జరిగిన సమావేశాన్ని వాయిదా వేశారని, ఇప్పుడు కూడా కోరం లేదని వాయిదా వేయకుండా ఎందుకు తీర్మానం చేస్తున్నారని మండిపడ్డారు. అనంతరం చైర్మన్ గడ్డం విలాస్‌రెడ్డి మాట్లాడుతూ 2007నుంచి జరిగిన ఓటరు జాబితా ట్యాంపరింగ్‌తోపాటు పలు అవకతవకలపై విచారణ జరిపిన అధికారుల నివేదిక ఆధారంగానే కోర్టు ఉత్తర్వులు జారీ చేసినట్లు, కోర్టు తీర్పు మేరకు బ్యాంకు ప్రయోజనాల దృష్ట్యా సభ్యత్వాలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. బ్యాంక్ నిబంధనల మేరకు శాఖలకు పది కిలోమీటర్ల పరిధిలోపు మాత్రమే సభ్యత్వాలు ఇవ్వడంతోపాటు లావాదేవిలు జరపనున్నట్లు తెలిపారు. బ్యాంక్ సీఈవో నునుగొండ శ్రీనివాస్, అధికారులు, సభ్యులు పాల్గొన్నారు.

● ఇద్దరూ ఒకే పార్టీ

ప్రస్తుత చైర్మన్, మాజీ చైర్మన్ ఇద్దరూ కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగడం విశేషం. పదవుల కోసం ఒకే పార్టీకి చెందిన ఇద్దరు నాయకులు న్యాయస్థానాలను ఆశ్రయించడం చర్చనీయాంశమైంది.

● సభ్యత్వాల రద్దు వివరాలు

సభ్యత్వాలు రద్దు అయిన వారిలో కర్ర రాజశేఖర్, ఎండీ షమియుద్దీన్, ఇ. లక్ష్మణ్ రాజు, వరాల జ్యోతి, దేశ వీద్రాద్రి, అనురాసు కుమార్, కె.రవి, సరిల్ల ప్రసాద్, వజీర్ అహ్మద్, తాటికొండ భాస్కర్, బాశెట్టి కిషన్, బొమ్మరాతి సాయికృష్ణ, దునిగంటి సంపత్, తాడ వీరారెడ్డి, ముద్దసాని క్రాంతి, సభ్యులు ఉన్నారు.

● న్యాయపోరాటం చేస్తాం

తప్పుడు ఆరోపణలతో సభ్యాత్వాలను రద్దు చేయడంపై న్యాయ పోరాటం చేస్తామని మాజీ చైర్మన్ రాజశేఖర్ అన్నారు. విచారణ లేకుండా, అంశాన్ని ఎజెండాలో చేర్చకుండా చైర్మన్, అధికారులు ఏకపక్షంగా నిర్ణయం తీసుకున్నారన్నారు. న్యాయం తమవైపే ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు.



అర్బన్ బ్యాంకు మహాజన సభలో మాట్లాడుతున్న చైర్మన్ గడ్డం విలాస్ రెడ్డి, సమస్యలపై నిలదీస్తున్న మాజీ చైర్మన్ కర్ర రాజశేఖర్, సభ్యులు

వ్యవసాయ బావుల వద్ద పెరుగుతున్న దొంగతనాలు

ఇల్లంతకుంట, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి) : రైతుల వ్యవసాయ బావుల వద్ద దొంగతనాలు పెరుగుతుండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. మండలంలోని పెద్ద లింగాపూర్, దాచారం, సిరికొండ తదితర గ్రామాల్లోని వ్యవసాయ బావుల వద్ద మోటార్లు, స్టాటర్లు, విద్యుత్ వైర్ల అపహరణ వరుసగా జరుగుతున్నాయి. కొద్ది రోజుల క్రితం పెద్దలింగాపూర్ గ్రామానికి చెందిన కేతిరెడ్డి మధుసూదన్‌రెడ్డి, కేతిరెడ్డి నవీన్‌రెడ్డిల వ్యవసాయ బావుల వద్ద అపహరణ జరుగగా రెండు రోజుల క్రితం మాతిరెడ్డి కిషన్‌రెడ్డి, దాచారం గ్రామానికి చెందిన కొమ్ముల ప్రశాంత్, నర్సయ్యలకు చెందిన విద్యుత్ ఉపకరణాలు అపహరణకు గురయ్యాయి. రైతులు రాత్రివేళ ఇండ్లకు వస్తుండటాన్ని అదునుగా తీసుకుంటున్న దొంగలు అపహరణకు పాల్పడుతున్నారు. పోలీసులు గట్టి నిఘా చర్యలు చేపట్టి దొంగలను పట్టుకోవాలని రైతులు కోరుచున్నారు. వరుసగా జరుగుతున్న దొంగతనాలపై ఎస్సై సిరిసిల్ల అశోక్ మాట్లాడుతు పెట్రోలింగ్ మరింత ముమ్మరం చేస్తామని, రైతులు అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. కొత్త వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం అందివ్వాలన్నారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం


గుర్తుతెలియని వ్యక్తి మృతతదేహం

కరీంనగర్ క్రైం, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్ శివారులోని మానేరు జలాశయంలో గుర్తుతెలియని వ్యక్తి(55) మృతదేహం లభ్యమైంది. ఆదివారం ఉదయం జలాశయంలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహాన్ని స్థానికులు గుర్తించారు. కొత్తపల్లి పోలీసులకు సమాచారాన్ని అందించారు. మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చురీ గదిలో భద్రపరిచినట్లు, గుర్తించిన వారు కొత్తపల్లి స్టేషన్‌లో సంప్రదించాలన్నారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

మెట్‌పల్లి రూరల్, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): మెట్‌పల్లి మండలం వేంపేట గ్రామ శివారులో పేకాట స్థావరంపై ఆదివారం పోలీసులు దాడిచేసి నలుగురు పేకాటరాయుళ్లను అరెస్టు చేశారు. గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారనే పక్కా సమాచారంతో దాడులు నిర్వహించి పేకాటరాయుళ్లతో పాటు రూ.4,350 నగదు, నాలుగు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

గంజాయి అమ్ముతున్న ఇద్దరిపై కేసు నమోదు

తంగళ్ళపల్లి, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రం శివారులో ఇద్దరు వ్యక్తులు గంజాయి అమ్ముతుండగా పట్టుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు తంగళ్లపల్లి ఎస్ఐ ఉపేంద్రచారి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. బద్దెనపల్లి గ్రామానికి చెందిన ఎండీ సమీర్, తంగళ్లపల్లి రాజేష్ మండల కేంద్రం శివారులో గంజాయి అమ్ముతుండగా పట్టుకున్నామని పేర్కొన్నారు. వారి నుంచి 120 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశామని తెలిపారు.

సెల్‌ఫోన్ అప్పగింత


సెల్‌ఫోన్‌ను అప్పగిస్తున్న సీఐ నిరంజన్‌రెడ్డి

కరీంనగర్ క్రైం, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): నేరెల్లకు చెందిన విజయ్‌కుమార్ మార్చి 19న సెల్‌ఫోన్‌ను తీగలగుట్టపల్లిలో పోగొట్టుకున్నాడు. వెంటనే కరీంనగర్ రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు సీఈఐఆర్ టెక్నాలజీతో ఫోన్‌ను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ఆదివారం సెల్‌ఫోన్‌ను యజమాని విజయ్‌కుమార్‌కు కరీంనగర్ రూరల్ సీఐ అప్పగించారు.

ప్రశాంతంగా నీట్-పీజీ అర్హత పరీక్ష



తిమ్మాపూర్‌లోని వాగేశ్వరి పరీక్ష కేంద్రంలోకి వెళ్తున్న అభ్యర్థులు

తిమ్మాపూర్, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): వైద్య విద్యలో పోస్ట్ గ్రాడ్యుయేట్(పీజీ) కోర్సుల ప్రవేశాలకు జాతీయ స్థాయిలో నిర్వహించే నీట్-పీజీ 2025 పరీక్ష కరీంనగర్ జిల్లాలో ఆదివారం ప్రశాంతంగా ముగిసింది. కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా తిమ్మాపూర్‌లోని శ్రీ చైతన్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌లో 200 మంది, జ్యోతిష్మతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్‌లో 80 మంది, ఐయాన్ డి జిటల్ జోన్‌లో 690 మంది, వాగేశ్వరి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌లో 200 మంది, కరీంనగర్‌లోని అల్ఫోర్స్ ఉమెన్స్ డిగ్రీ అండ్ పీజీ కాలేజ్‌లో 125 మంది, వివేకనంద డిగ్రీ అండ్ పీజీ కాలేజ్‌లో రెండు పరీక్ష కేంద్రల్లో కలిపి 250 మంది, హుజురాబాద్‌లోని కమలా ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్‌లో 200 మంది మొత్తం 1745 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు రావల్సి ఉంది. శ్రీచైతన్యలో 176 మంది, జ్యోతిష్మతిలో 66, ఐయాన్ డిజిటల్ జోన్‌లో 600, వాగేశ్వరి పరీక్ష కేంద్రాంలో 173 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు అయినట్లు నిర్వాహకులు తెలిపారు. ఉదయం 9 గంట ల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు ఒకే సెషన్‌లో పరీక్ష జరిగింది. పరీక్ష సమయానికి రెండు గంటల ముందే ఏడు గంటల నుం చి 8.30 గంటల వరకు అభ్యర్థులను పరీక్ష కేంద్రంలోకి అనుమతించారు.

రామగిరి (ఆంధ్రజ్యోతి): మండంలోని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో ఆదివారం నీట్ పీజీ ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. పరీక్షా కేంద్రలో 99 మంది అభ్యర్థులకు గానూ 87 మంది హాజరు కాగా 12 మంది గైర్హాజరు అయినట్లు ప్రిన్సిపాల్ విష్ణువర్ధన్ ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులను క్షుణ్ణంగా తనిఖీ నిర్వహించిన సిబ్బంది పరీక్షా కేంద్రంలోకి అనుమతించారు. రామగిరి ఎస్ఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు చేపట్టారు.

ఎస్సారెస్పీకి కొనసాగుతున్న వరద

-ప్రాజెక్టులోకి 8,175 క్యూసెక్కుల నీరు రాక

జగిత్యాల, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి ఆదివారం వరద నీరు రావడం కొనసాగింది. డ్యామ్‌లోకి 8,175 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వాటర్ వచ్చి చేరింది. ప్రాజెక్టు నీటి నిల్వ సామర్థ్యం 80.5 టీఎంసీలకు గాను ప్రస్తుతం 39.707 టీఎంసీల నీరు నిల్వ ఉంది. మిషన్ భగీరథ అవసరాలకు, ఇతరములకు కలిపి ప్రాజెక్టు నుంచి 774 క్యూసెక్కుల నీటిని వదిలారు. ఇదిలా ఉండగా జూన్ 1వ తేదీ నుంచి ఇప్పటి వరకు ప్రాజెక్టులోకి 30.211 టీఎంసీల వరద నీరు వచ్చి చేరింది. ప్రాజెక్టు నుంచి వివిధ అవసరాల నిమిత్తం 3.551 టీఎంసీల నీరును వ్యయం చేశారు.

ఆలయం లేని దేవుడు.. ఆది వరాహుడు

- భక్తుల కోరిన కోర్కేలు తీర్చే స్వామి
- యేటా పెరుగుతున్న స్వామి విగ్రహం
- ఈనెల 5 నుంచి 7 వరకు జయంత్యుత్సవాలు



ఆదివరాహస్వామి ఆలయం, (ఇన్‌సెట్‌లో) ఆది వరాహుడు

కమాన్‌పూర్, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): ఆలయం లేని దేవుడి ఆరుబయట ఉంటూ అందరికీ దర్శనమి ్స్తున్నాడు కమాన్‌పూర్‌లోని ఆదివరాహ స్వామి. అంతే కాకుండా మొదట రాతిపై మూషిక రూపంలో ఉన్న స్వామి యేటా పెరుగుతూ ప్రస్తుతం వరాహ రూపంలో దర్శనమిస్తున్నాడు. ఈనెల 5 నుంచి 7 వరకు స్వామి వారి బ్రహ్మోత్సవాలు అంగరం గ వైభవంగా జరగనున్నాయి. ఈ సందర్భంగా ఆలయం విశిష్టతలపై కథనం.

కోరిన కోర్కెలు తీరుస్తూ భక్తుల కొంగు బంగా రంగా నిలుస్తోంది కమాన్‌పూర్ మండల కేంద్రంలోని ఆదివరాహ స్వామి. సుమారు 600 ఏళ్ల క్రితం ఒక రుషి తపస్సుకు మెచ్చి శ్రీహరి ప్రత్యక్షమయ్యాడు. రుషి కోరిక మేరకు ఆదివరాహస్వామి రూపంలో వెలిసి భక్తుల నుంచి పూజలు అందుకుంటున్నారు. మొదట మూషికం మాదిరిగా చిన్నగా వెలసిన స్వామి రాతి విగ్రహం యేటా పెరుగుతుండటం ఇక్కడి ప్రత్యే కత. తిరుమల శ్రీవారి ఆలయం పక్కన ఆదివరాహ స్వామి ఆలయం ఉండగా మరో ఆలయం కమాన్ పూర్ మండల కేంద్రంలో ఉంది. కలియుగంలో స్వామి వారు లక్ష్మీదేవిని వెతుకుతూ వస్తున్న క్రమంలో ఆదివరాహుడు ఆశ్రయం కల్పించాడని, అప్పుడు



కమాన్‌పూర్‌లో ఏర్పాటు చేసిన ద్వారం

తిరుమల తిరుపతి దేవస్థానానికి దర్శనానికి వచ్చే భక్తులు మొదట ఆదివరాహ స్వామిని దర్శించు కోవాలని వరం ఇచ్చినట్లుగా ఇతిహాసాలు చెబుతు న్నాయి.

గతంలో ఒక భక్తుడు ఇక్కడ కోరిన కోరిక నెర వేరడంతో ఆలయ నిర్మాణానికి పూనుకున్నాడట. అప్పుడు స్వామి భక్తుడికి కలలో కనిపించి తనకు ఆల యం నిర్మించవద్దని, ఆరు బయటనే ఉంటూ భక్తుల కోరికలు తీరుస్తానని చెప్పినట్లుగా పూర్వీకులు పేర్కొ న్నారు. స్వామి వారు ఇక్కడ ఆరు బయటే ఉండి యేటా పెరుగుతూ భక్తులకు దర్శన భాగ్యం కల్పిస్తు న్నారు. అలాగే ఇక్కడి ఆలయ ప్రాంగణంలో బండ రాతిపై స్వామి వారి పాదాలు కూడా దర్శనమిస్తాయి.

ఏ సమస్యలు ఉన్నవారైనా ముడుపు కడితే వారి బాధలు తొలగిపోయి కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారంగా ఉంటాడని భక్తుల నమ్మకం. ఇక్కడికి ముఖ్యంగా భూ వివాదాల్లో చిక్కుకున్న వారు, అనారోగ్య సమస్యలున్న వారితోపాటు రాజకీయ నాయకులు, ఇతర రాష్ట్రాల ప్రజలు వస్తుంటారు. కోరికలు నెరవేరిన వారు భక్తుల సహకారాలతో ఆలయ కమిటీ నిర్వాహకులు అన్నదానం, పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నారు.

● ఆలయానికి మార్గం...

ఆదివరాహస్వామిని దర్శించుకోవాలంటే కరీంనగర్, గోదావరిఖని, పెద్దపల్లి నుంచి బస్సులు, రైళ్ల మార్గం కూడా అందుబాటులో ఉన్నది. కరీంనగర్ నుంచి పెద్దపల్లి మీదుగా కమాన్‌పూర్ మండలానికి నేరుగా బస్సు సౌకర్యం కూడా ఉంది. అలాగే గోదావరిఖని నుంచి ఫైటింక్లయిన్ కాలనీ మీదుగా కూడా బస్సులు, ఆటోల ద్వారా ఆలయానికి చేరుకునే అవకాశం ఉన్నది.

5 నుంచి 7 వరకు జయంత్యుత్సవాలు

-వరప్రసాదాచార్యులు, ఆలయ ప్రధానాచార్యులు



ఆదివరాహ స్వామి ఆలయంలో నాలుగు నెలలుగా భక్తుల కోరిక మేరకు ప్రతీ మాసం కల్యాణం నిర్వ హించేందుకు ఆలయ కమిటీ నిర్ణయించింది. అలాగే ప్రతీ ఉగాదితోపాటు శ్రావణ మాసంలో స్వామి వారి జయంత్యుత్సవాలు జరుగుతాయి. కాగా ఈ నెల 5 నుంచి 7 వరకు జయంత్యుత్సవాలకు ఏర్పాట్లు పూర్తి చేశారు.

భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాం

- కొసన కాంతారెడ్డి, ఆలయ ఈవో



ప్రతీ శ్రావణ మాసంలో ఆదివరాహ స్వామి జయంత్యుత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిసాం. భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేశాం. ఇతర జిల్లాల నుంచి భక్తులు స్వామి వారి దర్శనానికి పెద్ద సంఖ్యలో వస్తారు.

సినారె పురస్కారం అందుకున్న తెలుగు అధ్యాపకుడు



డాక్టర్ ప్రమోద్ కుమార్‌కు పురస్కారం అందజేస్తున్న అతిథులు

జగిత్యాల, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): మహాకవి సి నారాయణరెడ్డి (సినారె) సాహితీ పురస్కారాన్ని జగిత్యాలకు ప్రభు త్వ మహిళా డిగ్రీ కళాశాలకు చెందిన తెలుగు అధ్యాపకుడు డాక్టర్ తత్వాది ప్రమోద్‌కుమార్ అందుకున్నారు. ఆదివారం హైదరాబాద్‌లో తెలంగాణ భాషా సాంస్కృ తిక సౌజన్యంతో ఏర్పాటు చేసిన కార్యక్ర మంలో తెలుగు అధ్యాపకుడు, కవి, విమర్శ కులు డాక్టర్ తత్వాది ప్రమోద్ కుమార్‌కు సినారే సాహితీ పురస్కారం అందజేశారు. తెలంగాణ సాహిత్య అకాడమి మాజీ అధ్యక్షుడు డాక్టర్ నందిని సిద్దారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, భైస దేవదాసు అతిథులుగా హాజరయ్యారు. ప్రమోద్ కుమార్‌ను ప్రిన్సిపాల్ డాక్టర్ కల్వకుంట్ల రామకృష్ణ, అధ్యాపకులు అభినందించారు.

కేసీఆర్, అధికారుల ఆస్తులు జప్తు చేయాలి

సుభాష్‌నగర్, ఆగస్టు 3(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో చేపట్టిన ప్రాజెక్టుల నిర్మాణంలో అవినీతికి పాల్పడిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటు న్న అధికారుల ఆస్తులను జప్తు చేయాలని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్ డిమాండ్ చేశా రు. ఆదివారం నగరంలోని పార్టీ కార్యాల యంలో ముఖ్యనాయకులు, కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు కారుకురి శ్రీనివాస్, మహిళ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మొగురం మిరియా, జిల్లా అధ్యక్షుడు కాశిపాక అజయ్, మహిళ జిల్లా అధ్యక్షురాలు లలిత, ఎల్లయ్య, గందె కొమురయ్య, అశోక్, శ్రీనివాస్, కవిత, మల్లేశం పాల్గొన్నారు.

మల్లన్న క్షేత్రంలో భక్తుల పూజలు



పట్నాలు వేస్తున్న ఒగ్గు పూజారులు

ఓదెల, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని భ్రమరాంబ మల్లికా ర్జున స్వామి క్షేత్రంలో శ్రావణ ఆదివారం భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. స్వామి వారి దర్శనం అనంతరం భక్తులు ఒగ్గు పూజారులతో పట్నాలు వేయించి మొక్కులను సమర్పిం చారు. అలాగే శ్రావణ ఆదివారం కావడం తో వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధి కంగా తరలివచ్చి దర్శనం చేసుకున్నారు.

రైతుల ముందస్తు అరెస్టు

రామడుగు, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): రామడుగు బ్రిడ్జి నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులను ముందస్తు చర్యల్లో భాగంగా పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. రామడుగు వాగుపై బ్రిడ్జి నిర్మించుటకు ఏడు సంవత్సరాల క్రితం నలుగురు రైతుల నుంచి భూము లను అధికారులు సేకరించారు. పరిహారం ఇప్పటి వరకు రాకపోవడంతో రైతులు ఎమ్మెల్యే, కలెక్టర్, అధికారుల చుట్టూ తిరి గారు. అలగే ఆందోళనలు కూడా చేపట్టారు. ప్రస్తుతం రామడుగు మండలానికి మంత్రు లు నూతనంగా మంజూరైన రేషన్ కార్డులు పంపిణీ చేయడానికి వచ్చారు. దీంతో రైతు లు ఆందోళన కార్యక్రమాలు చేస్తారేమోన ని అనుమానంతో వారిని ముందస్తు అరెస్టు చేసినట్లు తెలుస్తోంది. రైతులు తాము నాలుగేళ్లుగా పరిహారం అందుకోడం కోసం ఎన్నో విధాలుగా ఇబ్బందులు పడుతున్నా మని, తమను దొంగలను అరెస్టు చేసినట్లు చేయడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. వంతెన కోసం భూములు ఇస్తే శిక్ష తప్పదా అని వారు వాపోతున్నారు.

కోటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేయాలి

- మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

- ఆలయ కమిటీకి అభినందన





మంత్రి అడ్లూరికి పూర్ణ కుంభంతో స్వాగతం పలుకుతున్న అర్చకులు, ఆలయ కమిటీ చైర్మన్ రమేష్‌ను అభినందిస్తున్న మంత్రి

వెల్గటూర్, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కోటిలింగాలలో గల పార్వతీ కోటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి నిబద్ధతతో కృషి చేయాలని ఆలయ కమిటీ సభ్యులకు రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సూచించారు. ఆదివారం పార్వతీ కోటేశ్వర స్వామి ఆలయ నూతన కమిటీ బాధ్యతల స్వీకరణ కార్యక్రమానికి మంత్రి హాజరై వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఆలయ కమిటీ చైర్మన్‌గా నియమితులైన పూదరి రమేష్‌ను ప్రత్యేకంగా అభినందించారు. ధర్మకర్తలు గుమ్ముల వెంకటేష్, బుద్దె రవి, రాపాక రాయకోటి, గొనె రాజిరెడ్డి, దేవి లావణ్య, మెరుగు శ్రీనివాస్‌కు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ శాతవాహనుల తొలి రాజధానిగా ఖ్యాతికెక్కిన కోటిలింగాలలో కొలువైన కోటేశ్వర స్వామి దేవాలయానికి చైర్మన్‌గా, కమిటీ సభ్యులుగా నియామకం కావడం పూర్వ జన్మ సుకృతంగా భావించి ఆలయ అభివృద్ధికి పాటు పడాలని సూచించారు. ఆలయ కమిటీ చైర్మన్ పూదరి రమేష్ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి, కోసం అను నిత్యం కష్ట పడుతూ భక్తులకు ఇబ్బంది కలగ కుండా చూస్తానని అన్నారు. తనకు అవకాశం కల్పించిన మంత్రికి, సహకరించిన ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కాంతారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ గోపిక జితేందర్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శైలందర్ రెడ్డి, మాజీ సింగల్ విండో చైర్మన్లు మద్దుల గోపాల్ రెడ్డి, రాంమోహన్ రావు, వైస్ చైర్మన్ గోళ్ల తిరుపతి, మెరుగు మురళి పాల్గొన్నారు.

స్వామిని దర్శించుకున్న మంత్రి

మండలం లోని ప్రసిద్ధ శైవ క్షేత్రం కోటిలింగాలలోని కోటేశ్వర స్వామి వారిని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదివారం దర్శించుకున్నారు. అర్చకులు నాగరాజు శర్మ, సంజీవ్ శర్మలు ఆయనకు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. ఆయన స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చనలు, అభిషేకాదులు నిర్వహించారు. అనంతరం అర్చకులు ఆయనకు స్వామి వారి శేష వస్త్రం కప్పి ఆశీర్వచనాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ ఈవో కాంతారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

బీసీ, ఎస్సీ, ఎస్టీలకు రాజ్యాధికారంతోనే అసలైన తెలంగాణ



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ విశారదన్ మహారాజ్

సుభాష్‌నగర్, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో 90శాతం ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీలకు రాజ్యాధికారం రావడమే అసలైన తెలంగాణ అని బీసీ, ఎస్సీ, ఎస్టీ రాజ్యాధికార జేఏసీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ విశారదన్ మహారాజ్ అన్నారు. ఆదివారం నగరంలో జిల్లా బీసీ, ఎస్సీ, ఎస్టీ రైట్స్, రాజ్యాధికార సాధన జేఏసీ ఆవిర్భావ సదస్సు నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పు డు వచ్చిన తెలంగాణ వెలమ-రెడ్డి వర్గాలకు సంబంధించిన రాష్ట్రమన్నారు. నాడు తెలంగాణ జేఏసీ రెడ్డి-వెలమలకు రాజ్యాధికారం అప్పచెప్పితే, నేటి బహుజన జేఏసీ మాత్రం అణగారిన కులాలకు అధికా రం అప్పచెబుతుందన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో బీసీలకు 42శాతం రిజర్వేషన్ల కోసం భారీ యుద్ధానికి సిద్ధం కావాలన్నారు. తెలంగాణలోని అణగారిన వర్గాల రాజ్యాంగ హక్కుల కోసం లక్ష కిలోమీటర్ల మా భూమి, రథయాత్ర ప్రారంభమైందని, త్వరలోనే ఈ యాత్ర కరీంనగర్‌కు చేరుకుంటుందని తెలిపా రు. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, గత ముఖ్యమంత్రి కేసీఆర్‌తోపాటు బీజేపీ బీసీ, ఎస్సీ, ఎస్టీలకు చేసిందేమీ లేదన్నారు. బహుజన సమాజాన్ని, బహుజనవాదాన్ని అణగదొక్కడమే వారి లక్ష్యమన్నారు. కార్యక్రమంలో జేఏసీ రాష్ట్ర కన్వీనర్లు రాఘేంద్ర, విదోద్, సభ్యులు శ్రీకాంత్, రాము, కార్తిక్, ఏకలవ్య, బీసీ సంఘాల నాయకులు, రణధీర్‌సింగ్, నరేష్, మనోజ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

నరసింహుడి సన్నిధిలో భక్తుల రద్దీ



లక్ష్మీనరసింహస్వామి దర్శనం కోసం క్యూలైన్‌లో వేచి ఉన్న భక్తులు

ధర్మపురి, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): ధర్మపురి క్షేత్రంలోని లక్ష్మీ నరసిం హస్వామి ఆలయంలో ఆదివారం శ్రావణ మాస భక్తుల రద్దీ పెరిగింది. అనుబంధ ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఉదయం ఆలయ వే ద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య అర్చకులు స్వామి వారలకు పంచోపనిషత్తులతో ప్రత్యేక అభిషేకం, సప్త హారతులు, నివేదన, నీరా జన, మంత్రపుష్పాలు జరిపారు. ఆలయం పక్షాన ధర్మకర్తల మండలి చైర్మన్ జక్కు రవీందర్, ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ధర్మకర్తలు, సిబ్బంది భక్తులకు తగు సేవలు అందించారు. కార్యక్ర మంలో ఆలయ వేదపండితులు బొజ్జ రమేష్‌శర్మ, పాలెపు ప్రవీణ్ కుమార్, ఆలయ ఉపప్రధాన అర్చకులు నేరెళ్ల శ్రీనివాసాచార్యులు, ఆలయ ముఖ్య అర్చకులు నంబి శ్రీనివాసాచారి, రమణాచార్య, నంబి నరసింహమూర్తి, అర్చకులు, సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

● దేవాదాయ అడిషనల్ కమిషనర్ దంపతుల పూజలు



కూరాకుల జ్యోతి దంపతులకు స్వామి చిత్రపటం అందిస్తున్న ఆలయ ఈవో శ్రీనివాస్, చైర్మన్ జక్కు రవీందర్

ధర్మపురి క్షేత్రంలోని లక్ష్మీనరసింహ స్వామి దేవాలయాన్ని రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ అడిషనల్ కమిషనర్ కూరాకుల జ్యోతి దంపతులు ఆదివారం సందర్శించారు. ఆలయం వద్ద వారికి వేదపండి తులు, అర్చకులు మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. అనంతరం వారు స్వామి సన్నిధిలో నిర్వహించిన అభిషేకంలో పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ జక్కు రవీందర్, ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్ వారికి స్వామి శేష వస్త్రం, ప్రసాదాలు, చిత్రపటం బహూకరించి ఘనంగా సత్కరించారు.

నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలి

- ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బి యుగేందర్

చిగురుమామిడి, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని నిరుద్యోగులకు వెంటనే జీవనో పాధి కల్పించి ఆదుకోవాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బ్రామండ్ల యుగేందర్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ముస్కు రాజిరెడ్డి స్మారక భవనంలో ఏఐవైఎఫ్ మండల స్థాయి కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉన్నత స్థాయి చదువులు చదివి సరైన ఉపాధి లేక అనేక మంది నిరుద్యోగులు రోడ్ల వెంట తిరుగుతున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఏటా కోటి ఉద్యోగలు ఇస్తామని చెప్పి యువతను తప్పుదారి పట్టించారని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగులపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నా యని విమర్శించారు. కార్యక్రమంలో పైడిపల్లి శశి, చెంచల రవి, మహేశ్, రాకం శ్యామ్, హరీష్, నవీన్, వెంకట్, కార్తిక్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న యుగేందర్

భక్తజన సంద్రంగా రాజన్న క్షేత్రం

- స్వామివారి దర్శనానికి గంటల తరబడి నిరీక్షణ
- కోడెమొక్కులు, కుంకుమ పూజలో పాల్గొన్న భక్తులు







రాజన్నను దర్శించుకుంటున్న భక్తులు, కుంకుమ పూజలో పాల్గొన్న భక్తులు, విక్రయ కేంద్రంలో లడ్డూలను పరిశీలిస్తున్న ఈవో రాధాబాయి

వేములవాడ కల్చరల్, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): వేములవాడ రాజరాజే శ్వర స్వామివారి శైవక్షేత్రం ఆదివారం భక్తజన సంద్రంగా మారింది. రాష్ట్రం నలు మూలలతోపాటు ఇతర రాష్ట్రాల నుంచి తరలివ చ్చిన భక్తులతో ఆలయ ఆవరణతో పాటుగా ప్రాంగణం రద్దీగా కనబడింది. శ్రావణమాసం ఆదివారం సంద ర్భంగా భక్తులు ఉదయాన్నే ఆలయ ధర్మగుండంలో పవిత్రస్నానాలను ఆచరించారు. కల్యాణకట్టలో తలనీ లాలు సమర్పించుకున్నారు. కోడెమొక్కు చెల్లించుకు నేందుకు భక్తులు మూడు గంటలపాటు క్యూలైన్‌లో వేచిఉన్నారు. ధర్మదర్శనం, శీఘ్రదర్శనం, బ్రేక్‌దర్శనం క్యూలైన్‌ల ద్వారా భక్తులు ఆలయంలోకి చేరకున్నారు. రాజరాజేశ్వర స్వామివారిని దర్శించుకుని రాజరాజేశ్వరీ అమ్మవారికి నూతన వస్త్రాలు ఒడిబియ్యం సమర్పించి మొక్కులు చెల్లించకున్నారు. ఆలయాల్లో భక్తులు కుంకుమ పూజలో పాల్గొన్నారు. రాజరాజేశ్వర స్వామి ని మహారాష్ట్ర రాష్ట్ర రవాణా సంస్థ కమిషనర్ వివేక్ భీమన్వార్ కుటుంబసభ్యులతో దర్శించుకున్నా రు.

ఆకట్టుకున్న లంబోదర కల్చరల్ డాన్స్ ఫెస్టివల్..

వేములవాడ రాజరాజేశ్వరస్వామి ఆలయ ఓపెన్ స్లాబ్‌లో ఆదివారం లంబోదర కల్చరల్ అకాడమీ ఆ ధ్వర్యంలో శ్రావణ మాస శివపాద నృత్యనీరాజనం 2025 సంగీత, నృత్య ఉత్సవాన్ని ఘనంగా నిర్వహిం చారు. కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్రంతో పాటు గా ఇతర రాష్ట్రాల నుంచి నాట్య గురువులు, కళాకారులు, తల్లిదండ్రులు, బాలకళాకారులు హాజరయ్యారు. ఈ మహోత్సవానికి రాజన్న ఆలయ ఈవో రాధాబాయి ముఖ్యఅతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించి కళాకారులను ఘనంగా సన్మానించి అభినందించారు.

పలు విభాగాలను పర్యవేక్షించిన ఈవో..

వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయంలోని ప్రధాన విభాగాలను ఈవో రాధాబాయి ఆదివారం పర్యవేక్షించారు.

ఈ సందర్భంగా ఈవో మెయిన్ టెంపుల్, ప్రసాద విక్రయ విభాగం, ప్రొటోకాల్ విభాగం, సెంట్రల్ గోదాం, బుకింగ్ కౌంటర్, ప్రచార శాఖ, భక్తుల సమాచార కేంద్రాల్లో నిర్వహణ తీరును సమీక్షించారు. అధికారులు, సిబ్బందితో సమావేశంలో ప్రసాదాల తయారీలో ఉపయోగించే పదార్థాల నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించాలని, స్వామివారికి నివేదించే ప్రసాదం శుద్ధి, ప్రమాణాలపరంగా లోపం లేకుండా ఉండేలా చూడాలని సూచించారు. సెంట్రల్ గోదాంలో సరుకుల నిల్వలు, రిజిస్టర్ల నిర్వహణ, టికెట్ కౌంటర్లలో జరిగే లావాదేవీలు, సమాచార కేంద్రాల్లో భక్తులకు అందే సేవలపై సమీక్ష జరిపారు. టికెట్ల జారీ విధానం సక్రమంగా కొనసాగాలని, ఉద్యోగులం తా సమయపాలన పాటించాలని స్పష్టం చేశారు. భక్తులకు సమాచార కేంద్రంలోని సిబ్బంది భక్తులతో మర్యాదగా వ్యవహరించాలని, ప్రసాద నాణ్యతలో ఎలాంటి లోపాలు చోటుచేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు. ప్రతి విభాగంలో రికార్డుల నిర్వహణ సరైన విధంగా కొనసాగించాలని ఉద్యోగులకు, సిబ్బందికి సూచించారు.

ప్రాణహిత - చేవెళ్ల ప్రాజెక్టు నిర్మిస్తాం

(5వ పేజీ తరువాయి)

వచ్చిందని ఉత్తమ్ పేర్కొన్నారు. మంథని, పెద్దపల్లి, రామగుండం నియోజకవర్గాల్లో నిర్మాణం చేసిన కాళేశ్వరం ద్వారా ఈ ప్రాంతంలో ఒక ఎక రాకు బీఆర్ఎస్ నీళ్లు ఇవ్వలేకపోయిందని ఉత్తమ్ అన్నారు. మేడిగడ్డ కూలిపోయిందని, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు కూడా నీటిని నింపితే కూలిపోయే ప్రమాదం ఉందని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ లిఖిత పూర్వకంగా ఇచ్చిందని ఉత్తమ్ చెప్పారు. ఈ బ్యారేజీల్లో నీళ్లు నింపితే బ్యారేజీలు కూలిపోయి భద్రాచలం రామాలయం, సమ్మక్క-సారలమ్మ మేడారం వరకు మునిగిపోయే ప్రమాదం ఉందని ఉత్తమ్ అన్నారు. పెద్దపల్లి జిల్లాలో పత్తిపాక ప్రాజెక్టును కూడా చేపడుతా మని, ఈ ప్రాజెక్టులో 3 నుంచి 5టీఎంసీల నీటి నిల్వ ఉంటుందన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా ధర్మపురి, పెద్దపల్లి, చొప్పదండి, రామగుండం, మంథని నియోజక వర్గాల్లోని 2.5లక్షల ఎకరాలకు సాగునీటి స్థిరీకరణ ఏర్పడుతుందన్నారు. కాళేశ్వరం కూలినా, మేడిగడ్డం, అన్నారం, సుందిళ్ల బ్యారేజీ ఎండిపోయినా శ్రీపాద ప్రాజెక్టు ద్వారానే భారతదేశంలో ఏ రాష్ట్రంలో రాని విధంగా తెలంగాణ వరిసాగులో అగ్రస్థానంలో నిలిచిందని ఆయన చెప్పుకొచ్చారు. సంక్షేమ పథకాల్లో కూడా తమ ప్రభుత్వం బీఆర్ఎస్ కంటే ప్రజలకు మేలు చేస్తున్నదని ఆయన చెప్పుకొచ్చారు. రూ.10వేల కోట్లు ఖర్చు పెట్టి బీఆర్ఎస్ ప్రభుత్వం 2.81కోట్ల మందికి దొడ్డు బియ్యం ఇస్తే తమ ప్రభుత్వం 3.17కోట్ల మందికి సన్నబియ్యం 6కిలో చొప్పున ఇస్తున్నదని ఆయన అన్నారు. రామగుండం శాసన సభ్యులు రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, తుమ్మల నాగేశ్వర్‌రావు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ప్రభుత్వ సలహాదారు హర్కార వేణుగోపాల్‌రావు, ఎమ్మెల్యేలు విజయ రమణరావు, సత్యం, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు జనక్ ప్రసాద్, డీ అన్నయ్య, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, సివిల్ సప్లై కమిషనర్ ఎల్‌హెచ్ చౌహాన్, ఇరిగేషన్ అధికారి అంజద్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ మండల అధ్యక్షుడికి ఘన సన్మానం



అన్వర్‌ను సన్మానిస్తున్న నాయకులు

కమాన్‌పూర్, ఆగస్టు3(ఆంధ్రజ్యోతి): కమాన్‌పూర్ మండల అధ్యక్షుడిగా నియమితులైన సయ్యద్ అన్వర్‌ను ఆదివారం పలువురు రజక సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాలతో సత్కరించి, స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు కనకయ్య, రాములు, పెద్ద శ్రీనివాస్, చిన్న శ్రీనివాస్, సది, లక్ష్మణ్, ఎల్లయ్య పాల్గొన్నారు.

13న దివ్యాంగుల సింహగర్జన



సమావేశంలో మాట్లాడుతున్న ధర్మేందర్

కళ్యాణ్‌నగర్, ఆగస్టు 3(ఆంధ్రజ్యోతి): దివ్యాంగులకు రూ.6వేలకు పింఛన్ పెంచాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 13న హైదరాబాద్‌లో తలపెట్టిన సింహగర్జనను విజయవంతం చేయాలని ఎంఆర్‌పీఎస్ ఇన్‌చార్జి కన్నూరి ధర్మేందర్ పిలుపునిచ్చారు. ఆదివారం గోదావరిఖని చౌరస్తాలోని ఎస్సీ, ఎస్టీ కార్యాలయంలో జరిగిన దివ్యాంగుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దివ్యాంగులకు రూ.6వేలు, వితంతువులకు రూ.4వేల పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంద కృష్ణమాదిగ హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఏపూరి వెంకటేష్,గోపాల్, పల్లె బాపు, దశరథం, రాజయ్య, సంతోష్‌రెడ్డి, చందు తదితరులు పాల్గొన్నారు.

రేపు జిల్లాకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు



సమావేశంలో మాట్లాడుతున్న నిర్మల

కాల్వశ్రీరాంపూర్, ఆగస్టు3(ఆంధ్రజ్యోతి): ఈ నెల 5న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచంద్రరావు పెద్దపల్లి జిల్లాకు వస్తున్న సందర్భంగా మండలంలోని బీజేపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలి వచ్చి విజయవంత చేయాలని బీజేపీ మహిళా జిల్లా ఉపాధ్యక్షులు కాసగోని నిర్మల పిలుపునిచ్చారు. ఆదివారం ఆమె మండల కేంద్రంలో మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షునిగా నూతనంగా ఎన్నికైన రాంచంద్రరావు తొలిసారి పెద్దపల్లి జిల్లా కేంద్రానికి రానున్నారని తెలిపారు. అన్ని వర్గాల శ్రేణులు, బూత్ కమిటీ అధ్యక్షుడు, మండల నాయకులు, కార్యకర్తలు, రైతులు, మహిళలు, అభిమానులు వచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ముల్కోజు వెంకటేశ్వర్లు, నాయకులు చాతారాజు రమేష్, చల్ల చంద్రమౌళి, ఎండి రఫీ, రాగుల రాజ్ కుమార్, రామటెంకి నందు పాల్గొన్నారు.

సింగరేణి ఆధ్వర్యంలో వైద్య శిబిరం



శిబిరంలో పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

గోదావరిఖని, మే 3 (ఆంధ్రజ్యోతి): సింగరేణి ఆధ్వర్యంలో స్థానిక ఏరియా హాస్పిటల్‌లో ఆదివారం హైదరాబాద్ కేర్ ఆసుపత్రిచే సూపర్ స్పెషాలిటీ ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని ఆర్‌జీ-1 జీఎం లలిత్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ సింగరేణి సీఎండీ బలరాం ఆదేశాల మేరకు కేర్ హాస్పిటల్ ప్రధానమైన అత్యున్నతమైన వైద్య బృందం కార్డియాలాజిస్ట్, న్యూరోలాజిస్ట్, మెడికల్ గ్యాస్ట్రోలాజిస్ట్, యురోలాజిస్ట్ వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 400మంది వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అవసరమైన వారికి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు రిఫర్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఓటూ జీఎం ఆంజనేయ ప్రసాద్, ఏఐటీయూసీ బ్రాంచి సెక్రటరీ ఆరెల్లి పోషం, నాయకులు మహేష్, ఏసీఎంఓ అంబిక, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ వీరారెడ్డి, డిప్యూటీ పర్సనల్ మేనేజర్ వేణు, సీనియర్ పీఓలు శ్రీనివాస్, ఫిరోజ్ ఖాన్, బంజారాహిల్స్ కేర్ హాస్పిటల్ వైద్యులు ఏఎస్‌వీ నారాయణరావు, సందేశ్ నానిసెట్టి, ఎంవీవీ సుమన్, ఎస్ జగదీశ్వర్, ఎస్ భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆవాస్ యోజన నమోదులో కార్యదర్శులు

● మండలంలో 7,286 దరఖాస్తులు ● ఇప్పటికీ 2000 వరకు పూర్తి

పెద్దపల్లి రూరల్, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి) : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ్ పథకంలో ఇళ్లు లేని అర్హులైన వారి వివరాలు కార్యదర్శులు నమోదు చేస్తున్నారు. పెద్దపల్లి మండలంలోని 30 గ్రామ పంచాయతీల్లోని ప్రజల నుంచి 7,286 దరఖాస్తులు రాగా ఇప్పటి వరకు 2000 కుటుంబాల వివరాలు నమోదు చేశారు. ఈ యాప్ ద్వారా ప్రధానంగా ఇంటి యజమానితో పాటు కుటుంబ సభ్యుల వివరాలు నమోదు చేస్తున్నారు. మొబైల్‌లో యాప్ డౌన్‌లోడ్ చేసుకుని గ్రామ పంచాయతీ కార్యదర్శి ఇంటింటా తిరుగుతూ నమోదు చేస్తున్నారు. యాప్ ఓపెన్ కావాలంటే సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శి ద్వారానే లాగిన్ అవుతుంది. తరువాత అర్హులైన వారి ఆధార్ కార్డులను అనుసంధానంగా వివరాలు నమోదు చేస్తారు. లబ్ధిదారు మహిళ మొహన్ని సైతం యాప్ ద్వారా నమోదు చేయాల్సి ఉంటుంది. అయితే పంచాయతీ కార్యదర్శులు పూర్తిగా నమోదులో నిమగ్నం కావడంతో యాప్ సర్వర్ డౌన్‌తో నమోదు మరింత ఆలస్యంగా కొన సాగుతుంది. ఒక కుటుంబాన్ని నమోదు చేయాలంటే కనీసం 15 నుండి 20 నిమిషాల సమయం పడుతుందని కార్యదర్శులు పేర్కొంటున్నారు. వారికి సంబం ధిత వ్యక్తిగత వివరాలు, ఉద్యోగ వివరాలు, ఇదివరకు ఏవైనా ప్రభు త్వ పథకంలో లబ్ధిపొందారా అనే అంశాలను యాప్ ద్వారా నమోదు చేస్తున్నారు. వారి ఇంటి ఖాళీ స్థలం ఫొటో తీసి అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. ఎవరికైనా కంటికి సంబంధించిన సమస్య తలెత్తితే వారి వివరాలు నమోదు కావడం లేదని , వారిని ఆధార్ సెంటర్‌కి వెళ్లి అప్‌డేట్ చేసుకోవాలని పంచాయతీ అధికారులు సూచిస్తున్నారు. ఉన్నతాధికారుల ఇచ్చిన గడువులోగా పూర్తి చేయాలని ఆదేశాలివ్వడంతో ఆదివారం సెలవు దినం పంచాయతీ కార్యదర్శులు విధులకు హాజరై నమోదు చేశారు.



గుర్రాంపల్లిలో నమోదు చేస్తున్న పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్

త్వరలో పూర్తి చేస్తాం

- ఎంపీడీవో కొప్పుల శ్రీనివాస్, పెద్దపల్లి



పెద్దపల్లి మండలంలోని 30 గ్రామాల్లో ఉన్న 7,286 దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాం. ఇప్పటివరకు గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు నమోదు ప్రక్రియను కొనసాగిస్తున్నారు. పూర్తి చేయాలని సూచించాం.

అనుమానాస్పదంగా నెమళ్ల మృతి

కాల్వశ్రీరాంపూర్, ఆగస్టు3(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని పాండవుల గుట్టపై అనుమానాస్పదంగా నెమళి మృతి చెందింది. ఈ నెమలితో పాటు మరో నాలుగు నెమళ్లు మృతి చెందినట్లు గొర్రెల కాపరులు గుర్తించి సమాచారం అందించారు. మృతి చెందిన నెమళ్లను కుక్కలు పీక్కుతింటున్నా యని గొర్రెల కాపరులు పేర్కొన్నారు.

కాలభైరవ స్వామికి ప్రత్యేక పూజలు

మంథనిరూరల్, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గుంజప డుగు గ్రామ శివారులోని శివకేశవ ఆలయ ఆవరణలో ఉన్న శ్రీకాల భైరవస్వామికి ఆదివారం భక్తులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. శ్రావణ మాసం పురస్కరించుకొని అర్చకులు పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ఉపయోగంలోకి బస్‌షెల్టర్

'ఆంధ్రజ్యోతి' కథనానికి స్పందన



శుభ్రం చేసి రంగులు వేసిన బస్టాండ్

కళ్యాణ్‌నగర్, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): యాచకులకు ఆవాసంగా మారిన గోదావరిఖని ఫైవింక్లయిన్ బస్‌షెల్టర్ అనే 'ఆంధ్రజ్యోతి' కథనానికి మున్సిపల్ అధికారులు స్పందించారు. బస్‌షెల్టర్‌ను శుభ్రపరిచి ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకువచ్చారు. జూలై 20న గోదావరిఖని ఆర్‌టీసీ డిపో పరిధిలో బస్‌షెల్టర్ లేక ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని, ఫైవింక్లయిన్ వద్దఉన్న బస్‌షెల్టర్ యాచకులకు నిలయంగా మారిందనే కథనం ప్రచురితమైంది. స్పందించిన కార్పొరేషన్ అధికారులు బస్‌షెల్టర్‌ను అందుబాటులోకి తెచ్చారు.

సీపీఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

గోదావరిఖని, ఆగస్టు 3(ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి సీపీఐ కృషి చేస్తుందని, వంద సంవత్సరాల చరిత్ర కలిగిన పార్టీ అని పార్టీ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం పేర్కొన్నారు. ఆదివారం గోదావరిఖని భాస్కర్‌రావు భవన్‌లో జరిగిన సీపీఐ నగర సమితి సభ్యుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఆగస్టు 19 నుంచి 22వరకు మేడ్చల్ జిల్లాలో సీపీఐ రాష్ట్ర నాలుగవ మహాసభలు జరుగనున్నాయని, ఇట్టి మహాసభలను రామగుండం నగర సమితి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. దేశంలో సంపూర్ణ స్వాతంత్ర్యం కోసం మొదట పిలుపునిచ్చిన పార్టీ సీపీఐ అని, దున్నేవాడికే భూమి కావాలని తెలంగాణ సాయుధ పోరాటం నిర్వహించి పది లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచిన ఘన చరిత్ర సీపీఐదన్నారు. దేశంలో కార్మికులను దోచుకుంటున్న కార్పొరేట్లకు వ్యతిరేకంగా సమ్మెలు చేయించి ఎనిమిది గంటల పని దినాన్ని అమల్లోకి తెచ్చింది కమ్యూనిస్టు పార్టీ అన్నారు. దేశంలో, రాష్ట్రంలో బీజేపీని నిలువరించేందుకు పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సీపీఐ సంస్థాగత నిర్మాణంలో భాగంగా మూడు సంవత్సరాలకోసారి గ్రామ, మండల, జిల్లా మహాసభలు పూర్తి చేసుకుని రాష్ట్ర, జాతీయ మహాసభలు నిర్వహించి నూతన నాయకత్వాన్ని ఎన్నుకుని భవిష్యత్తు పోరాట కార్యక్రమాలు చేపడతామని ఆయన పేర్కొన్నారు. సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు తొడుపునూరి రమేశ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు గోసిక మోహన్, పూర్వ జిల్లా కార్యదర్శి గౌతం గోవర్ధన్, నగర కార్యదర్శి కే.కనకరాజ్, ఏఐటీయూసీ ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న తాండ్ర సదానందం

ఘనంగా స్నేహితుల దినోత్సవం



సుల్తానాబాద్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు



ఫైవింక్లయిన్ చౌరస్తాలో స్నేహితుల దినోత్సవ సంబరాలు



ఒకేచోట కలుసుకున్న పూర్వ విద్యార్థులు

సుల్తానాబాద్, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): సుల్తానాబాద్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా స్నేహితుల దినోత్సవ వేడుకలు నిర్వహించారు. అలాగే ఇటీవల ఆర్టీసీ అసిస్టెంట్ మేనేజర్‌గా పదవీ విరమణ చేసిన బూడిద స్వామి కి, ఐజేయూ పెద్దపల్లి జిల్లా దాడుల వ్యతిరేక కమిటీ కో కన్వీనర్ గా నియమితులైన కొమురవెల్లి భాస్కర్‌కు వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఆయిల రమేష్ ,మంద శ్రీనివాస్ గౌడ్ , ఎం రాజేంద్ర ప్రసాద్, కందుకూరి ప్రకాష్‌రావు , అమిరిశెట్టి రాజలింగం, అమీరీ శెట్టి తిరుపతి, సుంక వేణు, చొప్పరి సుమన్, కామణి శ్రీకాంత్, ఎలగందుల మల్లేశం,ఉల్లంగుల శ్రీనివాస్, జాన్ని శ్రీనివాస్, సతీష్, సిరిపురం రమేష్, పల్ల సురేష్ , పెగడ పరశురాములు,కసిం, షేక్, వోల్లాల రాజు, పల్ల శ్రీనివాస్ , కొమురవెల్లి శ్రీనివాస్ , ప్రభాకర్ , ప్రకాష్, సుధాకర్, బిక్షపతి, శ్రీనివాస్, లింగమూర్తి, రామచంద్రం, ఎల్లయ్య, ప్రసాద్, శ్రీనివాస్, సాగర్,సంజీవరెడ్డి, రామకృష్ణ, రాఘవులు, అంజన్న పాల్గొన్నారు.

కళ్యాణ్‌నగర్ : కష్టాలు, కన్నీళ్లలో తోడుండేది స్నేహితులేనని బీఆర్ఎస్ ఫైవింక్లయిన్ అధ్యక్షుడు బొడ్డు రవీందర్ అన్నారు. ఆదివారం స్నేహితుల దినోత్సవం సందర్భంగా ఫైవింక్లయిన్ చౌరస్తాలో కేక్‌కట్ చేసి మిఠాయిలను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్నేహం అంటే కేవలం ఉల్లాసాలకు, ఇతర వ్యాపకాలకు కాదని, కష్టాల్లో ఉన్న స్నేహితునికి సాయం చేసే విధంగా ఉండాలని, స్నేహితులు కష్టాల్లో ఉన్నప్పుడు వారికి చేయూత అందించేలాగా ఉన్నప్పుడే నిజమైన స్నేహమన్నారు. స్నేహితులు కలకాలం కలిసి ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మేకల నవీన్, ఉమ్మయ్య, నారాయణ, సురేష్, సంపత్, హనుమాన్‌సింగ్ పాల్గొన్నారు.

మార్కండేయకాలనీ: ఫ్రెండ్షిప్ డే సందర్భంగా గోదావరిఖని గౌతం సాయి డిగ్రీ కాలేజ్ ఎంపీసీఎస్ గ్రూప్ విద్యార్థులు ఆదివారం స్థానిక ఒక ఫంక్షన్‌హాల్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. 17ఏళ్ల తరువాత స్నేహితులు ఒకే చోట కలుసుకుని తమ జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. స్నేహితుల దినోత్సవం రోజున కలుసుకోవడం ఆనందంగా ఉందని పూర్వ విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సమ్మేళనంలో పబ్బా మధుకర్, రాజ్‌కుమార్, శ్వేత, శ్రీనివాస్, కాదశి శేఖర్, సుధీర్, సతీష్, నాగరాజు పాల్గొన్నారు.

పెద్దపల్లి కల్చరల్ : ఒకప్పుడు విద్యాలయాల్లో యువతీ యువకుల్లో స్నేహితుల దినోత్సవం రోజున ఫ్రెండ్ షిప్ బ్యాండ్లతో ఉత్సవాలు జరుపుకునే తీరును మరిపిస్తూ చిన్నారులు ఆదివారం స్నేహితుల దినోత్సవాన్ని ఆనందంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఆయా కాలనీలో ఉత్సవాలు ఆనందంగా జరుపుకున్నారు. ఒకరికొకరు ఫ్రెండ్ షిప్ బ్యాండ్లు కట్టుకుంటూ హ్యాపీ ఫ్రెండ్ షిప్ డే జరుపుకున్నారు.

ఓదెల: మండలంలోని కొలనూర్‌లో ఆదివారం ఫ్రెండ్ షిప్ డే సందర్భంగా వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు. గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద స్నేహితులు కేక్ కట్ చేసి సంబరాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాటూరి రత్నం, బైరి రవి గౌడ్, దొడ్డే శంకర్, మద్దెల శ్రీనివాస్, సాతూరి అనిల్, పల్లె సుమన్, జీడుల పాపయ్య, రాజేశం, మాటూరి నర్సయ్య, మాటూరి వంశీ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

మంథని: స్థానిక కాలేజీ గ్రౌండ్‌లోని వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫ్రెండ్ షిప్ డే వేడుకలను ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా ఫ్రెండ్ షిప్ బ్యాండ్స్ కట్టుకొని ఒకరినొకరు విష్ చేసుకున్నారు. ఈకార్యక్రమంలో అధ్యక్షుడు అంకరి కుమార్, ప్రధాన కార్యదర్శి నాంపెల్లి రమేష, గౌరవ అధ్యక్షుడు రావికంటి మనోహర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ గంధం అంజిబాబు, పోతరాజు సమ్మయ్య, లక్కాకుల నాగరాజు, తాటి సమ్మయ్య, చిట్టమల్ల సంతోష్, మాచీడి జనార్దన్ సతీష్‌లు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

మంథని, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): పెద్దపల్లి జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు నల్మాసు ప్రభాకర్ ఆధ్వర్యంలో స్థానిక వాసవి కల్యాణ మండపంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం ఆదివారం విజయవంతమైంది. సోమాజిగూడలోని యశోద ఆసుపత్రి డాక్టర్ల బృందం శిబిరానికి వచ్చిన వారికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షుడు కోలేటి రమేష్, ప్రధాన కార్యదర్శి యెల్లంకి లింగమూర్తి, కోశాధికారి యేల్లంకి రాజేం దర్, పట్టణాధ్యక్షుడు వంశీ, మహిళా అధ్యక్షురాలు తిరుమలు పాల్గొన్నారు.

హమాలీ సంఘం కార్యవర్గం ఎన్నిక

మంథని, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): మంథని హమాలీ సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మిట్ట గట్టయ్య, ఉపాధ్యక్షుడిగా రంగు కొమురయ్య, ప్రధాన కార్యదర్శిగా నాంపెల్లి మల్లేష్, సహాయ కార్యదర్శిగా మర్రిపల్లి రాజు, కోశాధికారిగా గుర్రాల సమ్మయ్య, కార్యవర్గ సభ్యులుగా బిరుదు శంకర్, మండల శ్రీనివాస్, నరెడ్ల రవి, ఒడుపుల మహేష్, కొత్త రవి, బుక్క పుల్లయ్య, లక్కం రాజేందర్, కొట్టే మల్లయ్య, ఉడుత రవి, కట్కు అనిల్, మేడ రవిలు ఎన్నికయ్యారు.

ఆర్యవైశ్యుల శ్రావణమాస వనభోజనాలు

ఎలిగేడు, ఆగస్టు3(ఆంధ్రజ్యోతి): శ్రావణ మాసం పురస్కరించుకొని ఆదివారం మండలంలోని రాములపల్లి గ్రామంలోని నాగలింగేశ్వర స్వామి దేవాలయం ఆవరణలో సుల్తానాబాద్ పట్టణ ఆర్య వైశ్యసంఘం ఆధ్వర్యంలో వన భోజనాలు, స్నేహితుల దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా శివునికి, నాగదేవతలకు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ పూజారి పారువెల్లి అభిషేక్ శర్మ భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించగా, వారు ఆట పాటలతో స్నేహితుల దినోత్సవాన్ని నిర్వహించుకున్నారు. ముఖ్యఅతిథిగా పెద్దపల్లి ఆర్యవైశ్య సంఘం నాయకులు వెంకట్ నారాయణ పాల్గొని మాట్లాడుతూ మనమంతా కలిసి ఉంటే ఏదైనా సాధించవచ్చని, ఈ వనభోజనాలు మనలోని ఐక్యతకు నిదర్శనమన్నారు. కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య మహిళ అధ్యక్షులు మంచాల జ్యోతి, సుల్తానాబాద్ పట్టణ వైశ్య సంఘం అధ్యక్షులు కొమురవెల్లి భాస్కర్, జిల్లా నాయకులు కోలేటి రమేష్‌తోపాటు సుల్తానాబాద్ పట్టణ, మండల ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు, నాయకులు, మహిళలు పాల్గొన్నారు.



వనభోజనాలలో పాల్గొన్న ఆర్యవైశ్యులు

గాడి తప్పిన సింగరేణి పాలన

● టీబీజీకేఎస్ ఇన్‌చార్జి కొప్పుల ఈశ్వర్

గోదావరిఖని, ఆగస్టు 3(ఆంధ్రజ్యోతి): సింగరేణిలో పరిపాలన గాడితప్పిపోయిందని, రాజకీయ జోక్యం పెరగడం వల్ల కార్మికుల హక్కులు హరించవేయబడుతున్నాయని మాజీ మంత్రి, టీబీజీకేఎస్ ఇన్‌చార్జి కొప్పుల ఈశ్వర్ అన్నారు. ఆదివారం స్థానిక టీబీజీకేఎస్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణిలో 9నెలల తరువాత జరిగిన మెడికల్ బోర్డు గందరగోళంగా ఉందన్నారు. మెడికల్‌బోర్డుకు పిలిచిన ఉద్యోగులలో 55మందికి గాను కేవలం 5గురిని మాత్రమే అన్‌ఫిట్ చేసి మైనింగ్ స్టాఫ్ ఉద్యోగులను సూటబుల్ జాబ్ అని చెప్పి జనరల్ అసిస్టెంట్లుగా మార్చడం ఏ సంకేతాలను ఇస్తుందని ఆయన ప్రశ్నించారు. గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు కార్మికుల సమస్యల విషయంలో పూర్తిగా వైఫల్యం చెందాయని ఆయన ఆరోపించారు. కారుణ్య నియామకాల పేర గతంలో కేసీఆర్ వందశాతం ఉద్యోగాలు ఇవ్వాలని కోరారని, అది మెడికల్ బోర్డుకు సాంకేతికంగా ఇబ్బంది కలించే విషయం కావడంతో 80 నుంచి 90శాతం కార్మికులకు వారసత్వ ఉద్యోగాలు వచ్చాయన్నారు. ఇలా బీఆర్ఎస్ ప్రభుత్వం 19వేల మంది వారసులకు ఉద్యోగాలు కల్పించిందని ఆయన చెప్పారు. ఇప్పటి పరిస్థితులను గమనిస్తే కారుణ్య నియామకాలను కనుమరుగుచేసే విధంగా ఉందన్నారు. సింగరేణిలో రాజకీయ జోక్యం పెరిగి టీబీజీకేఎస్ నాయకులను అక్రమ బదిలీలు చేస్తున్నారని, వాటిని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సింగరేణిలో రక్షణ చర్యలు కూడా వైఫల్యం చెందాయని, మందమర్రిలో జరిగిన ప్రమాదం ఇందుకు తాజా ఉదాహరణ అని చెప్పారు. కార్మిక సమస్యలను పరిష్కరించకుండా రాజకీయ జోక్యంతో యాజమాన్యం ఇలాంటి చర్యలనే కొనసాగిస్తే సింగరేణి వ్యాప్తంగా పోరాటాలకు సిద్ధమవుతామని కొప్పుల ఈశ్వర్ అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు కోరుకంటి చందర్, పుట్ట మధు, టీబీజీకేఎస్ నాయకులు మిర్యాల రాజిరెడ్డి, మాదాసు రామమూర్తి, నూనె కొమురయ్య, వడ్డేపల్లి శంకర్, నాగెల్లి సాంబయ్య, మేడిపల్లి సంపత్, సతీష్, రమేష్, అన్వేష్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రాజేశం, సత్యనారాయణ, చెలుకలపెల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కొప్పుల ఈశ్వర్

జిల్లా కార్యదర్శిని సన్మానించిన సీపీఐ శ్రేణులు

మార్కండేయకాలనీ, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): సీపీఐ జిల్లా కార్యదర్శిగా ఎన్నికైన తాండ్ర సదానందంను ఆదివారం గోదావరిఖని భాస్కర్‌రావు భవన్‌లో ఆ పార్టీ శ్రేణులు ఘనంగా పూలమాల వేసి, శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు గోసిక మోహన్, గౌతం గోవర్ధన్, మడ్డి ఎల్లాగౌడ్, కే కనకరాజు, తాళ్లపెల్లి మల్లయ్య, ఆరెల్లి పోషం, రంగు శ్రీను, ఎంఏ గౌస్, సూర్య, మడికొండ ఓదెమ్మ, అసల రమ, శనిగరపు చంద్రశేఖర్, ఎజ్జ రాజయ్య, అబ్దుల్ కరీం, రేణుక, భాగ్య, వై లెనిన్, ప్రీతం, నవీన్, ఉప్పులేటి తిరుపతి, ఎర్రల రాజయ్య, సురేందర్, జగన్ పాల్గొన్నారు.